# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -57 గురువారం 07-12-2023 పేజీలు -4. వెల రూ.2/-




## డీప్‌ఫేక్ బారిన ప్రియాంకచోప్రా

8లో



2లో

## తుఫానుపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

కాబోయే సిఎం రేవంత్‌రెడ్డి సూచన




2లో

## సహాయక చర్యలు తీసుకోవటంతో జగన్ ప్రభుత్వం విఫలం

- దేవినేని ఉమామహేశ్వరరావు

## తలశిల రఘురామ్ కుమార్తె వివాహ వేడుకకు సీఎం జగన్ దంపతులు



విజయవాడ:జనవాహిని న్యూస్. శాసనమండలి సభ్యుడు తలశిల రఘురామ్ కుమార్తె వివాహ వేడుకకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఎ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన వేడుకలో వధువు ప్రణవ, వరుడు విష్ణులను సీఎం జగన్, వైఎస్ భారతి దంపతులు ఆశీర్వదించారు.

ఈ వివాహ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు హాజరయ్యారు.

## ఎల్బీ స్టేడియంలో సిఎం ప్రమాణ స్వీకారోత్సవం

### ఏర్పాట్లపై సిఎస్ శాంతికుమారి ఉన్నతస్థాయి సమీక్ష ఎలాంటి పొరపాట్లు లేకుండా చర్యలకు ఆదేశం

హైదరాబాద్,డిసెంబర్6 జనవాహిని న్యూస్. ఎల్‌బీస్టేడియంలో గురువారం సిఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి, మంత్రి మం డలి ప్రమాణ స్వీకారోత్సవానికి సంబ ంధించి ఏర్పాట్లపై అధికారులతో సీఎస్ సచివాలయంలో సమావేశం నిర్వహించి సమీక్షించారు. అధికారుల ందరూ సమన్వయంతో పనిచేసి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవ ంతం చేయాలని సి.ఎస్ కోరారు. అగ్నిమాపక యంత్రాలు, అగ్నిమాపక శకటాలను వేదిక వద్ద ఉంచాలి. వేదికను శుభ్రపరచడం, త్రాగు నీరు ఫాగింగ్ చేయడం వంటివి చేయాలని జీహెచ్ఎంసీ అధికారులను కోరారు. ఎల్బీ స్టేడియం వద్దకు వెళ్లే రహదారుల మరమ్మతులు చేపట్టాలని సూచించారు. అన్ని సౌకర్యాలతో కూడిన అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని



వైద్యారోగ్య శాఖను ఆదేశించారు. అదేవిధంగా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ రవిగుప్తా, హైదరాబాద్ సీపీ సందీప్ శాండిల్యా, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మ, ప్రిన్సిపల్ సెక్రటరీలు ఓ రిజ్వీ, శైలజా రామయ్యర్, గవర్నర్ సెక్రటరీ సురేంద్ర మోహన్, సెక్రటరీ శేషాద్రి, సెక్రటరీ శ్రీనివాస్ రాజు, కమిషనర్ అశోక్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, ఇతర ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు. తరవాత ఏర్పాట్లపై సీ.ఎస్ శాంతి కుమారి ఆధ్వర్యంలో ఎల్.బి. స్టేడియంలో ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సమావేశానికి డీజీపీ రవిగుప్తా, అడిషనల్ డీజి లు సీ.వి.ఆనంద్, శివధర్ రెడ్డి, నగరపోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్యా, ముఖ్య కార్యదర్శులు శైలజా రామయ్యర్, ప్రజాప్రతినిధులు మల్లు రవి, వెం నరేందర్ రెడ్డి,అంజన్ కుమార్ యాదవ్, శ్రీమతి మున్సీ తదితరులు హాజరయ్యారు.

## రేపు విజయవాడలో సీఎం జగన్ పర్యటన

తాడేపల్లి జనవాహిని న్యూస్. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రేపు(గురువారం) విజయవాడలో పర్యటించనున్నారు. కనకదుర్గమ్మ ఆలయంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.అనంతరం కనకదుర్గమ్మను సీఎం దర్శించుకోనున్నారు. ఈ సందర్భంగా సీఎం పర్యటన ఏర్పాట్లను దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, ఆలయ ఈవో, సీపీ కాంతిరానా టాటా పరిశీలించారు.మంత్రి మాట్లాడుతూ, దుర్గమ్మ గుడిని రూ.225 కోట్లతో సమగ్ర ప్రణాళికతో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అమ్మవారి ఆలయాన్ని తీర్చి దిద్దుతాం. అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం జగన్ రేపు ఉదయం శంకుస్థాపన చేస్తారు. ఎన్నికల సమయంలోనూ అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకం కలుగదు. నాలుగంతస్తుల ఆటోమేటిక్ కార్ పార్కింగ్ సిద్ధం చేస్తున్నాం. ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. కొండచరియలు పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాం. నిరుపయోగంగా వదిలేసిన క్యూలైన్లకు, ర్యాంపు నిర్మించి ఉపయోగంలోకి తెస్తామని తెలిపారు.

"ఎన్నడూ లేని విధంగా ఇంద్రకీలాద్రికి రాష్ట్ర ప్రభుత్వం రూ.70 కోట్ల నిధులు ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు దేవస్థాన నిధులతో మోడరన్ ఇంద్రకీలాద్రిగా మారుతుంది. భక్తులకు ఇబ్బంది లేకుండా తిరుమల తిరుపతి తరహాలో అభివృద్ధి పనులు జరుగు తాయి. మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. మళ్లీ కూల్చటాలు ఉండవు. అభివృద్ధి పనులు అయ్యాక పరిస్థితి బట్టి ఘాట్ రోడ్‌పై నిర్ణయం తీసుకుంటాం. రేపు శంకుస్థాపన తర్వాత 18 నెలల్లోపు పనులు పూర్తవుతాయని మంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు.



## పీఓకే అంశంలో నెహ్రూది హిమాలయమంతటి తప్పిదం



జమ్ము కశ్మీర్:(జనవాహిని న్యూస్.

పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) అంశంలో మాజీ ప్రధాని నెహ్రూపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా మండిపడ్డారు. పీవోకే సమస్యకు నెహ్రూదే బాధ్యత అంటూ నిప్పులు చెరిగారు.పీవోకే విషయంలో నెహ్రూ చేసింది చిన్న తప్పు కాదు.. హిమాలయమంతటి తప్పిదమని ధ్వజమెత్తారు. దేశంలో చాలా భూభాగాన్ని నెహ్రూ వదిలివేశారని తప్పుబట్టారు. జమ్ము కశ్మీర్ రిజర్వేషన్ (సవరణ) బిల్లు-2023, జమ్ము కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ బిల్లు-2023పై పార్లమెంట్‌లో అమిత్ షా ప్రసంగించారు.మాజీ ప్రధాని నెహ్రూ రెండు భారీ తప్పులు చేశారని షా అన్నారు. మొదటిది కాల్పుల విరమణ చేయడం కాగా రెండోది.. మన అంతర్గత పీఓకే అంశాన్ని ఐరాసకు తీసుకువెళ్లి నెహ్రూ మరో తప్పిదం చేశారని అమిత్ షా చెప్పారు. అప్పట్లో కాల్పుల విరమణ మరో మూడు రోజులు చేయకుండా ఉంటే.. పీఓకే ఇప్పుడు జమ్ముకశ్మీర్‌లో భాగంగా ఉండేదని తెలిపారు.

పీఓకే ఎప్పటికైనా భారత్‌దే అని షా పునరుద్ఘాటించారు. కాగా.. నెహ్రూ గురించి అమిత్ షా మాట్లాడుతుంటే.. సభ నుంచి కాంగ్రెస్ వాకౌంట్ చేసింది.ప్రస్తుతం పీఓకేకు 24 అసెంబ్లీ సీట్లు కేటాయిస్తున్నట్లు షా పేర్కొన్నారు. గతంలో జమ్మూలో 37 సీట్లు ఉండగా, ఇప్పుడు 43 ఉన్నాయని స్పష్టం చేశారు. కశ్మీర్‌లో గతంలో 46 సీట్లు ఉండగా.. ప్రస్తుతం 47 స్థానాలు ఉన్నాయి. పీఓకేకు 24 సీట్లు కేటాయించామని అమిత్ షా స్పష్టం చేశారు.

## మేమంతా కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తాం

### ఎన్నారై బీఆర్ఎస్ నాయకులు



హైదరాబాద్ :జనవాహిని న్యూస్. మేమంతా బీఆర్ఎస్‌అ ధినేత కేసీఆం వెంటే ఉంటామని ఎన్నారై బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. తెలంగాణ ఎన్నికల ఫలితాల తరువాత వివిధ దేశాలకు చెందిన ఎన్నారై బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్‌లో కేసీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేమంతా ఉద్యమ సమయం నుంచి మీ వెంటే ఉన్నామని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా మీ వెంటే ఉంటూ మీ నాయకత్వంలో ముందుకు వెళ్తామని తెలిపినట్టు మాజీ ఎప్డీసీ చైర్మన్ అనిల్ కూర్మాచలం తెలిపారు.ఒక ఎన్నారైగా పార్టీకి సేవలందించిన నాకు ఎలాంటి రాజకీయ అండ లేకపోయినా అత్యుత్తమ రాష్ట్ర కార్పొరేషన్ పదవి ఇచ్చి గౌరవించినందుకు అనిల్ కూర్మాచలం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన నిలబడి పార్టీ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటామని యూకే అధ్యక్షుడు అశోక్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో వివిధ దేశాలకు చెందిన ఎన్నారై బీఆర్ఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## తొలి ఉద్యోగం రజినీకే!

### పీసీసీ చీఫ్‌గా మాటిచ్చిన రేవంత్‌రెడ్డి, ఇప్పుడేమో సీఎంగా..

హైదబాద్, జనవాహిని న్యూస్ , తెలంగాణలో తొలి ఉద్యోగం నాకే రాబోతున్నందుకు సంతోషంగా ఉంది. రేవంత్ రెడ్డి సార్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయబోతున్నారు. గాంధీ భవన్ వెళ్లినప్పుడు ఆయన నాకు ఉద్యోగం ఇస్తామని మాట ఇచ్చారు.ఇప్పుడు ఆ హామీ ఆయన నెరవేరుస్తుండడం హ్యాపీగా ఉంది..:::రజినిఅధికారంలోకి గనుక వస్తే.. అంటూ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో సర్కార్ ఏర్పాటు అవుతున్న తరుణంలో వాటిని నెరవేర్చేందుకు సిద్ధమైపోయింది. రేపు డిసెంబర్ 7న ఎల్బీ స్టేడియంలో రేవంత్ ప్రమాణం ముఖ్యమంత్రిగా చేయనున్నారు. ఈ సందర్భంగా ఆరు గ్యారెంటీ హామీలు నెరవేర్చడంపైనా ఆయన స్పష్టమైన ఒక ప్రకటన చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే.. తొలి ఉద్యోగం కూడా ఎవరికి ఇవ్వాలనే దానిపై ఓ క్లారిటీతో ఉన్నారు.తెలంగాణ కాంగ్రెస్ పాలనలో తొలి ఉద్యోగం రజినీ అనే యువతికి దక్కనుంది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేయాలని అధికార యంత్రాంగాన్ని రేవంత్‌రెడ్డి ఇప్పటికే ఆదేశించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. తొలి ఉద్యోగం రజినీకి ఇస్తాం అని స్వయంగా ప్రకటన చేసిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడా గ్యారెంటీని నెరవేర్చేందుకు రెడీ అయిపోయారు.

# ప్రజలంతా ప్రమాణ కార్యక్రమానికి రండి

## ప్రజలకు బహిరంగ పిలుపునిచ్చిన రేవంత్



హైదరాబాద్,డిసెంబర్6 కాబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకి బహిరంగ లేఖ రాశారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరగనున్న ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రజలంతా రావాలని కోరారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల పోరాటం, అమరుల త్యాగం, సోనియాగాంధీ ఉక్కు సంకల్పతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో అందరి ఆకాంక్షలు నెరవేర్చే ఇందిమ్మ రాజ్య స్థాపనకు సమయం ఆసన్నమైనదని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య, పారదర్శక పాలన అందించేందుకు బలహీన వర్గాలు, దళిత, గిరిజన, మైనారిటీ, రైతు, మహిళ, యువత్ సంక్షేమ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు మీ అందరి ఆశీస్సులతో 2023 డిసెంబర్ 7న, మధ్యాహ్నం 1.04 గంటలకు హైదరాబాద్ ఎల్బీ సేడియంలో ప్రజా ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేయబోతోందని రేవంత్ తెలిపారు. ఈ మహోత్సవానికి అందరికీ ఇదే ఆహ్వానం అంటూ రేవంత్ లేఖ రాశారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో అధికారులు ఎల్బీ స్టేడియంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. రేపటి సభలో మూడు వేదికలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాన వేదికపై రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారు. లెఫ్ట్ సైడ్ 63 సీట్లతో ఎమ్మెల్యేల కోసం ప్రత్యేక వేదిక ఏర్పాటు చేస్తున్నారు. రైట్ సైడ్ వీవీఐపీల కోసం 150 సీట్లతో వేదిక సిద్ధం చేయనున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా 500 మందితో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నారు. గోండు, డప్పు, ఒగ్గు, బోనాలు, షేరీ బ్యాండ్ కళాకారులతో రేవంత్ రెడ్డికి స్వాగతం పలకనున్నారు. అమరవీరుల కుటుంబాల కోసం 300 సీట్లతో ప్రత్యేక గ్యాలరీ సిద్ధం చేస్తున్నారు. తెలంగాణ మేధావులు, ఉద్యమకారుల కోసం 250 సీట్లతో మరో గ్యాలరీ ఏర్పాటు చేస్తున్నారు. ముప్పై వేల మంది సాధారణ ప్రజలు కూర్చొనే విధంగా ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. స్టేడియం బయట వీక్షించేందుకు భారీ ఎల్‌ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేస్తున్నారు.

## ఎమ్మెల్యేలకు ఘన సన్మానం

మక్తల్, డిసెంబర్ 6 నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలను మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఇవాళ సాయంత్రం హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఎల్లా హోటల్లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ పర్ణికా రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్),
వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి తో పాటు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డిలను బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మక్తల్ నియోజకవర్గ నాయకులు గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి, జి.గోపాల్ రెడ్డి, టీపీసీసీ ఎలక్షన్ కాంపైనర్ కన్వీనర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డిలు కలుసుకుని శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి పెద్దపీట వేయాలని, ఒక విధంగా నిధులు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, అనిల్ కుమార్, తదితరులు ఉన్నారు.

## మంథనిలో శ్రీధర్‌బాబుదే హవా

### పుట్టా మధుకర్ తీరుతో ప్రజల్లో అసహనం



పెద్దపల్లి,డిసెంబ6 మంథనిలో పరిస్థితి ఇప్పుడు మాజీమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అనుకూలంగా మారింది. ఆయనపై కేసులు పెట్టి వేధించడం, అనవసరంగా కేసుల్లో ఇరికించడం వంటి చర్యల కారణంగా మంథనిలో బిఆర్‌ఎస్ పట్ల తీవ్ర వ్యతిరేకత వచ్చింది. గతంలో శ్రీధర్ బాబుకు అనుచరుడుగా ఉన్న పుట్టా మధుకర్ తరవాతి కాలంలో బిఆర్‌ఎస్‌లో చేరి ఎమ్మెల్యే అయ్యారు. అయితే అది ఎంతోకాలం నిల్వలేదు. గత అసెంబ్లీ ఎన్నిరల్లోనూ..తాజా అసెబంలీ ఎన్నికల్లోనూ శ్రీధర్ బాబు మళ్లీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇప్పుడు ఆయనను స్పీకర్ చేయాలని కాంగ్రెస్ అధిష్టానం దాదాపుగా నిర్ణయించినట్లు సమాచారం. స్థానికంగా పుట్టా మధుకర్ తీరుతో ప్రజలు అనూహ్యంగా మళ్లీ శ్రీధర్‌బాబు మంచితనాన్ని గుర్తించి ఆయనకు అండగా నిలిచారు. కాంగ్రెస్ వైపు ప్రజలు మొగ్గు చూపారు. అయనకు పరిస్థితులు కూడా కలసి వచ్చాయి. మంథనిలో దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పుట్ట మధులు ముచ్చటగా మూడోసారి తలపడ్డారు.. 2009 ఎన్నికల్లో ప్రత్యర్థులుగా ఎన్నికల గోదాలోకి దిగిన శ్రీధర్‌బాబు, మధులు వరుసగా మూడోసారి పోటీకి సిద్ధమయ్యారు. గత రెండు ఎన్నికల్లో టిఆర్‌ఎస్ తరఫున మధు గెలుపొందారు. 2009లో దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కాంగ్రెస్ నుంచి, పుట్ట మధు ప్రజారాజ్యం నుంచి పోటీపడగా, మధుపై శ్రీధర్‌బాబు విజయం సాధించారు. ఆ తర్వాత 2014 ఎన్నికల్లో శ్రీధర్‌బాబు కాంగ్రెస్ నుంచే పోటీ చేయగా, మధు టీఆర్‌ఎస్ నుంచి బరిలోకి దిగారు. ఆ ఎన్నికల్లో శ్రీధర్‌బాబుపై పుట్ట మధు గెలుపొందారు. ఆ తరవాత 2018, 2023లో మళ్లీ శ్రీధర్ బాబు గెలుపొందారు. సింగరేణి కార్మికులకు ఆయన వెన్నంటి నిలవడం ప్లస్ పాయింట్‌గా మారింది.

## నిజాం షుగర్స్ బాధ్యత మాదే

### – రైతులకు అండగా చర్యలు ఉంటాయి

### – మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి హామీ



నిజామాబాద్,డిసెంబర్6 బిఆర్‌ఎస్, బీజేపీ పార్టీ లాగా తమ కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలు ఇవ్వదని మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి అన్నారు. తెలంగాణ సెంటిమెంట్‌తో ప్రజలను మభ్యపెట్టి, లేనిపోని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిఆర్‌ఎస్ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. ప్రజాధానాన్ని దుర్వినియోగం చేసిన బిఆర్‌ఎస్ నాయకులకు ఈ ఎన్నికల్లో ప్రజలు సరైన బుద్ధి చెప్పారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో 100రోజులో నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని చెప్పి ఇచ్చిన హామీని కెసిఆర్ తుంగలో తొక్కిం దన్నారు. ఫ్యాక్టరీ విషయాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ దృష్టికి తీసుకెళ్లామని, పార్టీ అధికారంలోకి వస్తే తప్పనిసరిగా ఫ్యాక్టరీ తెరిపిస్తామన్నారు. దీనిపై ఇప్పుడు మళ్లీ తమ దృష్టి సారిస్తామని ఆయన అన్నారు. అలాగే చెరకు రైతులకు అండగా ఉంటామని అన్నారు. అధికారంలోకి రాగానే ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్న హామీని నిలబెట్టుకుంటామని అన్నారు. అన్ని పంటలకు బీమా సౌకర్యం కల్పించి బీమా సొమ్మును కూడా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. పేదల సొతింటి కలను సహకారం చేసేందుకు కొత్తగా ఇళ్లు కట్టుకునే వారికి రూ.5లక్షలు ఆర్థికసా యం అందిస్తామన్నారు.

## ఎంపి పదవికి రాజీనామా చేయనున్న రేవంత్‌రెడ్డి

న్యూఢిల్లీ,డిసెంబర్6 ఎంపీ పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయనున్నారు. ఈ క్రమంలో ఆయన బుధవారం పార్లమెంట్‌కు వెళ్లారు. స్పీకర్ ఓం బిర్లాను కలసి రాజీనామా పత్రాన్ని అందజేయనున్నారు. గురువారం తెలంగాణ ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయనున్న నేపథ్యంలో ఎంపీ పదవికి రాజీనామా చేయాలని ఆయన నిర్ణయించారు. గురువారం మధ్యాహ్నం 1:4 గంటలకు ఎల్బీ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణం చేస్తారు. ఆ కార్యక్రమానికి హాజరుకావాలని ఏఐసీసీ నేతలకు, ఇతర రాష్ట్రాల నేతలకు రేవంత్ రెడ్డి ఆహ్వానం పలికారు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లిఖార్జున ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక, ఏఐసీసీ నేతలను ఆహ్వానించారు. అలాగే కర్ణాటక సీఎం సిద్దిరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఆ రాష్ట్ర మంత్రులను కూడా ఆహ్వానించారు. రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ బఘెల్, మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చౌహన్, గతంలో ఇంచార్జిలుగా పనిచేసిన దిగ్విజయ్ సింగ్, వీరప్పమొయిలీ, కుంతియా, వాయిలార్ రవి, మాణిక్కం ఠాగూర్, మరికొందరు ముఖ్యులను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన చిదంబరం, మీరాకుమారి, సుశీల్ కుమార్ షిండే, కురియన్, మరికొందరు నేతలను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. తెలంగాణ అమరుల కుటుంబాలను కూడా పిలిచారు. కోదండరామ్, గాదె ఇన్నయ్య, హరగోపాల్, కంచ ఐలయ్యలతోపాటు మరికొందరు ఉద్యమ కారులు, రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల అధినేతలను ఆహ్వానించారు. మాజీ సీఎం కేసీఆర్‌కు కూడా ఆహ్వానం పంపనున్నారు. తమిళనాడు సీఎం స్టాలిన్, ఏపీ సీఎం జగన్ తోపాటు మాజీ సీఎం చంద్రబాబు, సినీ నటులను పిలిచారు. హైకోర్టు చీఫ్ జస్టిస్‌తో పాటు వివిధ కుల సంఘాల నేతలు, మేధావులను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఈరోజు సాయంత్రం ఆయన ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వస్తారు.

## మోసాలకు పాల్పడుతున్న దళారులను నిలదీయండి

ములుగు,డిసెంబర్6 పత్తి, వరి కొనుగోలులో మోసాలకు పాల్పడుతున్న దళారులు, మిల్లర్లను రైతులు నిలదీయాలని మావోయిస్టు (జేఎండబ్ల్యూపీ) డివిజన్ కమిటీ కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేశ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన వెలువరించారు. రైతు లు వరి పంటను మార్కెట్‌కు తీసుకెళ్తే తేమ, ఇసుక, తాలు పేరుతో కోత విధిస్తూ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ దోపిడీని మార్చుకోకపోతే రైతులు తిరగబడి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. పాలక వర్గాలు ఇవేవీ పట్టించుకోకుండా వ్యాపారుల వద్ద కమీషన్లు తీసుకుంటూ చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా దళారులు, మిల్లర్లు రైతులను మోసం చేసే పద్ధతిని మార్చు కోవాలని, లేనిపక్షంలో ఆగ్రహానికి గురికాకతప్పదని హెచ్చరించారు.

## సహాయక చర్యలు తీసుకోవటంతో జగన్ ప్రభుత్వం విఫలం

### - దేవినేని ఉమామహేశ్వరరావు




అమరావతి,డిసెంబర్6:మిచౌంగ్ తుఫాన్ సహాయక చర్యల్లో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రాష్ట్ర ప్రజల ఇబ్బందులు పట్టించుకునే నాధుడే లేడని తెలుగుదేశం నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. బుధవారం ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ బాధితులకు వసతి, భోజనం ఏర్పాటు చేయలేని ప్రభుత్వం ఎందుకన్నారు. హుద్ హుద్ లాంటి మహాప్రళయంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు అండగా ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హుద్ హుద్, తుపాను వల్ల బాధితులకు నాటి టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన పరిహారాన్ని జగన్ సర్కార్ తగ్గించడం దుర్మార్గమన్నారు. కష్టాలలో ఉన్న ప్రజలను పరామర్శించే తీరిక లేని సీఎం జగన్ తా దేపల్లిలో పబ్జి ఆడుకుంటున్నారని దేవినేని ఉమ ఎద్దేవా చేశారు. కాగా విజయవాడ ప్రకాశం బ్యారేజికు భారీగా వరద నీరు చేరింది. 12 అడుగుల గరిష్ఠ నీటి మట్టం దాటి నీరు ప్రవహిస్తోంది. దీంతో అధికారులు పది గేట్లు అడుగు మేర ఎత్తి 5,960 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ఎగువన

## తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలి : పురంధర్వేశ్వరి

అమరావతి,డిసెంబర్6
పంట నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని, ఉద్యానవన పంటల సాగుదారులకు వెంటనే ఆర్థిక సహకారం మంజూరు చేయాలని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి డిమాండ్ చేశారు. బుధవారం ఆమె అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ అసైన్డ్ భూముల్లో సాగు చేసిన రైతాంగాన్ని కూడా ఆదుకోవాలని కోరారు. మిచౌంగ్ తుఫాన్ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఆహారాధాన్యాలతో పాటు ఉద్యానవన పంటలతో సహా పలు వాణిజ్య పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. అయితే భీమా చేసిన రైతాంగం ఎంతమంది.. లేనివారు ఎంతమంది అనే గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ డొమైన్‌లో పెట్టక పోవడం వల్ల రైతాంగం ఆందోళన చెందే పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయన్నారు. ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వం వెంటనే ఒక ప్రకటన చేయాలని దగ్గుబాటి పురంధరేశ్వరి డిమాండ్ చేశారు.

## ఎపి జలవనరులపై కేంద్రం మండిపాటు

అమరావతి,డిసెంబర్6 పోలవరం ప్రాజెక్టుపై మీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికైనా నిజాలు చెబుతున్నారా..? తెలంగాణలో కాళేశ్వరంను ఎలా చేశారో... ఆంధ్రాలో పోలవరాన్ని అలానే చేస్తున్నారని రాష్ట్ర జలవనరుల శాఖ ఉన్నతాధికారులపై కేంద్రం మండిపడింది. పోలవరంపై జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో రాష్ట్ర అధికారులపై కేంద్ర జలవనరుల శాఖ ఉన్నతాధికారులు మండిపడ్డారు. ఈ విధంగా వ్యవహరిస్తే పోలవరం ఈ దశాబ్దంలో పూర్తి కాదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. గత మూడేళ్లుగా కాఫర్ డామ్ సీపేజ్ గురించి చెబుతున్నా ఎందుకు పట్టించుకోలేదని కేంద్ర జలవనరుల శాఖ ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాపర్ డామ్ కుంగిపోతే కొత్తది నిర్మించేందుకు కనీసం అయిదేళ్ళు పడుతుందని తెలుసా? అని రాష్ట్ర అధికారులను ప్రశ్నించారు. సీపేజ్ ఒకవైపు వుంటే మరో వైపు నీరు ఎందుకు నిల్వ చేస్తున్నారని నిలదీశారు. కాపర్ డామ్ మరమ్మత్తులకు... పంపింగ్‌కు నిధులు ఇవ్వదని కేంద్ర జలవనరుల శాఖ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. పదిరోజుల్లో పోలవరం ప్రాజెక్ట్ అథారిటీతో ఎంవోయూ చేసుకోవాలని రాష్ట్ర అధికారులకు ఆదేశించారు

## తుఫానుపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### కాబోయే సిఎం రేవంత్‌రెడ్డి సూచన



హైదరాబాద్,డిసెంబర్6: మిగ్‌జాం తుపాను ప్రభావంతో తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణనష్టం జరగకుండా చూడాలని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఓ ప్రకటనలో అధికారులకు సూచించారు. లోతట్టు, ఏజెన్సీ ప్రాంతాల్లో జనజీవనం స్తంభించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పలు ప్రాంతాల్లో ధాన్యం రాశులు తడిసిపోయే అవకాశం ఉందనే ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోందని, ధాన్యం తడవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు దృష్టిపెట్టాలని, ఎక్కడికక్కడ రైతులకు అండగా నిలిచి అవసరమైన సహాయ చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్, మహబూబాబాద్, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, యాదాద్రి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారా యణపేట, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను ప్రకటించింది. భారీ వర్ష సూచన ఉన్నందున ఆయా జిల్లాల కలెక్టర్లు అధికారులను అప్రమత్తం చేయాలని, పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసి ఆహారం, సురక్షిత నీరు అందేలా చూడాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని, విద్యుత్, రహదారులు దెబ్బతినే పక్షంలో వెంటనే పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని రేవంత్‌రెడ్డి కోరారు.

## రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారంలో మార్పులు



హైదరాబాద్,డిసెంబర్6 రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకార సమయంలో మార్పులు చేశారు. ముందుగా ప్రకటించిన ప్రకారం గురువారం ఉదయం 10.28 గంటలకు ఎల్బీ స్టేడియంలో ఆయన రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయాల్సి ఉంది. కానీ ఇప్పుడు ఆ సమయంలో మార్పులు చేశారు. గురువారం మధ్యాహ్నం 1.04 గంటలకు ప్రమాణస్వీకారం చేసేందుకు ముహూర్తం ఖరారు చేశారు. అయితే ప్రమాణస్వీకార వేదికలో మాత్రం ఎలాంటి మార్పులు లేవు. ఎల్బీ స్టేడియంలోనే ఆయన ప్రమాణస్వీకారం కార్యక్రమం జరుగనుంది. నూతన సీఎం ప్రమాణస్వీకారం నేపథ్యంలో ఎల్బీస్టేడియంలో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. అధికారులు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ శాంతికుమారి, డీజేపీ, పోలీస్ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు ఎల్బీ స్టేడియానికి చేరుకుని ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. ఇదిలావుంటే కాబోయే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, ప్రియాంకాగాంధీ తదితర అగ్ర నేతలందరినీ విడివిడిగా కలిసి తన ప్రమాణస్వీకర కార్యక్రమానికి ఆహ్వానించారు. అదేవిధంగా రాష్ట్రంలో మంత్రివర్గ కూర్పుపై కూడా వారితో చర్చించారు.

## దేశానికి అంబేద్కర్ చేసిన చిరస్మరణీయం : గంగుల



కరీంనగర్,డిసెంబర్6 భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు ఎంతో గొప్పవని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని కరీంనగర్‌లోని ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా.బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రాయడంతో పాటు భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఎంతో శ్రమించారన్నారు. రిజర్వు బ్యాంక్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి దేశ స్థిరమైన ఆర్థిక వ్యవస్థకు గట్టి పునాదులు వేశారని గుర్తు చేశారు. అలాగే అనేక ఉద్యమాలు చేసి సామాజిక న్యాయం అలుపెరుగని పోరాటం చేశారు. ముఖ్యంగా మహిళా హక్కుల కోసం నిరంతరం పోరాడిన బహుముఖ ప్రజ్ఞశాలి అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునిల్ రావుతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## సుఖ్దేవ్ సింగ్ హత్యకు నిరసనగా నేడు రాజస్థాన్ బంద్‌కు పిలుపు

జైపూర్,డిసెంబర్6 రాష్ట్రీయ రాజ్‌పుట్ కర్ణి సేన చీఫ్ సుఖ్దేవ్ సింగ్ హత్యకు నిరసనగా కర్ణిసేన, ఇతర గ్రూపులు బుధవారం రాజస్థాన్ బంద్‌కు పిలుపు ఇచ్చింది. బంద్ పిలుపులో భాగంగా కర్ణి సేన శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టాయి. సుఖ్దేవ్ సింగ్ హత్యోదంతంపై న్యాయ విచారణ జరిపించాలని కర్ణి సేన కార్యకర్తలు డిమాండ్ చేశారు. సుఖ్దేవ్ సింగ్‌కు భద్రత కల్పించాలని కోరామని, ఇలాంటి ఘటన జరుగుతుందనే ఆందోళనతో ప్రభుత్వానికి లేఖలు రాశారని, దానికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని కర్ణి సేన వ్యవస్థాపకుడు లోకేంద్ర సింగ్ కల్వి కుమారుడు భవాని సింగ్ కల్వి వివరించారు. సుఖ్దేవ్ సింగ్‌కు ఎందుకు భద్రత కల్పించలేదనేది ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. ఈ ఘటనపై అసెంబ్లీకి నూతనంగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యే దియా కుమారి స్పందిస్తూ కర్ణిసేన చీఫ్ హత్యగ్భ్రాంతికి లోనుచేసిందని అన్నారు. ఈ ఘటనను ఖండించేం దుకు తనకు మాటలు రావడం లేదని విస్మయం వ్యక్తం చేశారు. సుఖ్దేవ్ సింగ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నానని అన్నారు. సుఖ్దేవ్ సింగ్‌ను మంగళవారం జైపూర్‌లోని ఆయన నివాసంలో సాయుధ దుండగులు కాల్చిచంపిన ఘటన కలకలం రేపిన సంగతి తెలిసిందే.

## భార్య ఇద్దరు పిల్లలను చంపి. . ఆపై వైద్యుడి ఆత్మహత్య

లక్నో, డిసెంబర్6 ఓ వైద్యుడు భార్య, ఇద్దరు పిల్లల్ని చంపి.. ఆపై తాను ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్ లోని రాయ్‌బరేలీ జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. డాక్టర్ అరుణ్ సింగ్.. రాయ్‌బరేలీలోని లాల్‌గంజ్ ప్రాంతంలో గల మోడ్రన్ రైల్ కోచ్ ఫ్యాక్టరీలో అసిస్టెంట్ డివిజనల్ మెడికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నాడు.

# ఘనంగా 61వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

- నైపుణ్యతను పెంచుకోవాలి పోలీసులకు దీటుగా విధి నిర్వహణ చేస్తున్నారు, సేవలు అభినందనీయం.

- హోంగార్డ్స్ సంక్షేమానికి నా వంతు కృషి చేస్తా అన్నివేళలా అండగా ఉంటా.

- నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి %xూూ.






నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 6. జనవాహిని న్యూస్. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయం నందు 61వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి %xూూ% గారు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పి గారు మాట్లాడుతూ "పోలీస్ శాఖలో ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా నిశ్వార్థంగా సేవ చేస్తున్న మీకు నా జోహార్లు" అని తెలియజేశారు. పోలీసు సిబ్బందితో పోలిస్తే హోంగార్డులకు ఎన్ని సౌకర్యాలు తక్కువ ఉన్నా కూడా కొన్ని సందర్భాల్లో వారి కంటే ఎక్కువ సేవ చేస్తున్నారు. ఈ విషయంలో నంద్యాల జిల్లా పోలీస్ శాఖ తరపున హోంగార్డులకు అభినందనలు తెలిపారు. హోంగార్డ్స్ నంద్యాల జిల్లా 496 హోంగార్డ్స్ మంది శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, క్రైమ్ నియంత్రణ, లా %ఠ% ఆర్డర్స్ డ్యూటీ, డ్రైవర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల యందు, దేవాలయాల యందు భద్రత కొరకు మరియు టెక్నికల్ కెటగిరీల యందు పనిచేయుచున్నారు మరియు పోలీస్ స్టేషన్లలో సిబ్బంది కొరత ఉండడం వల్ల వారితో సమానంగా హోంగార్డులు విధులను కూడా నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణలో ఎన్ని ఒడిదుడుకులు ఉన్నా కూడా ఎక్కడ కూడా రాజీ పడకుండా విధులు నిర్వహిస్తున్నందుకు మీకు నా ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. అలాగే ఈ సంవత్సర కాలంలో విధి నిర్వహణలో వివిధ కారణాల వలన మరణించిన హోంగార్డ్స్ కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పరంగా వచ్చే అన్ని ప్రయోజనాలను అందించడంతో పాటు కారుణ్య నియామకాల ద్వారా వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగాన్ని ఇవ్వడం కూడా జరిగిందన్నారు.అనంతరం ఈ సంవత్సర కాలంలో పలు విభాగాలలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన హోంగార్డులకు ప్రశంసా పత్రాలను జిల్లా ఎస్పీ గారు అందించి, అభినందించారు. పోలీస్ శాఖ చేపట్టిన అన్ని సంక్షేమ కార్యక్రమాలలో పోలీసులతో సమానంగా తమకు కల్పించి సమున్నత స్థానం ఇస్తున్న జిల్లా ఎస్పీ గారికి హోంగార్డ్స్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత నూతన ఉత్సాహంతో ఎలాంటి కఠినమైన పరిస్థితులు వచ్చిన ఎదుర్కొని సమర్థవంతంగా విధులు నిర్వహిస్తామని హోంగార్డ్స్ తెలియజేశారు.

# ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణకు సహకరించండి

-క్లెయిమ్స్, అభ్యంతరాలపై ఉద్దేశపూర్వక ఫిర్యాదులు స్వీకరించం
-1950 ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 31 ప్రకారం శిక్షార్హులు
-జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

లినంద్యాల, డిసెంబర్ 06
ఓటర్ల జాబితాలో నమోదు, సవరణలకు సంబంధించి క్లెయిమ్స్, అభ్యంతరాలను ఈ నెల 9వ తేదీ వరకు స్వీకరిస్తామని.... ఇందుకు సంబంధించి రాజకీయ పార్టీలు ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోనే వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ప్రత్యేక ఓటర్ల సవరణ - 2024, క్లెయిమ్స్, అభ్యంతరాలు తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 9వ తేదీ వరకు ఓటర్ల సవరణకు సంబంధించి క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తామని... వచ్చిన దరఖాస్తులన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి ఓటర్ల జాబితాలో పొందుపరిచి జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటిస్తామన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 34,912 అన్ని రకాల ఫార్మ్స్ పెండింగులో ఉన్నాయని వీటన్నింటినీ పరిశీలించి జాబితాలో నమోదు చేస్తామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో ప్రతివారం ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈనెల 2,3 తేదీలలో ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం ద్వారా 10,800 దరఖాస్తులు స్వీకరించామన్నారు. ఎన్నికల సంఘం సూచించిన సాఫ్ట్వేర్ ద్వారా ఫోటో మిస్ మ్యాచింగ్ చిరునామా తదితర అంశాలను పరిశీలించి సరిచేస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో విచారణకు వెళ్ళినప్పుడు అన్ని రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను పంపించి స్వచ్ఛమైన ఓటర్ల జాబితాకు తోడ్పాటు అందించాలని కలెక్టర్ కోరారు. ఓటర్ల సవరణకు సంబంధించి బల్క్ గా దరఖాస్తులు ఇస్తే స్వీకరించమని... అలాగే క్లెయిమ్స్, అభ్యంతరాలపై ఉద్దేశపూర్వక ఫిర్యాదులు ఇస్తే సంబంధిత వ్యక్తులపై 1950 ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 31 ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల జాబితాలో డూప్లికేట్, డెత్ ఓటర్లకు సంబంధించి సంబంధిత నియోజకవర్గాల ఈఆర్ఓలు సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. జిల్లాకు 30 వేల ఎపిక్ కార్డ్స్ వచ్చాయని, ఇంకా 90,000 ఎపిక్ కార్డ్స్ రావాల్సి ఉందన్నారు. ఎన్నికల సమాచారం కొరకు కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామన్నారు.ఈ సమావేశంలో వైయస్సార్ పార్టీ తరపున జాకీర్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ తరపున సయ్యద్ రియాజ్ భాష, తెలుగుదేశం పార్టీ తరపున శివరామిరెడ్డి, మధు సుధాకర్ లు, అన్ని నియోజకవర్గాల ఈఆర్వోలు స్పెషల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను వదులుకోరు

## ఇది స్పీడ్ బ్రేకర్ మాత్రమే : కేటీఆర్

రాజన్న సిరిసిల్ల : తెలంగాణకు ఉన్న ఏకైక గొంతు కేసీఆర్, బీఆర్ఎస్.. ఆ రెండింటిని ప్రజలు వదులుకోరు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.

ఇది తాత్కాలిక స్పీడ్ బ్రేకర్ మాత్రమే.. ఇది స్వల్ప కాలం మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కేటీఆర్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమం సిరిసిల్ల బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగింది.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..

ఎన్నికల్లో అనుకోని ఫలితాలు రావడం సహజం.. నిరాశ పడాల్సిన అవసరం లేదన్నారు. తమ పార్టీ పుట్టిందే పోరాటాల నుంచి, పోరాటాలు తమకేం కొత్త కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజల పక్షాన మాట్లాడుతాం అని చెప్పారు. పవర్ పాలిటిక్స్‌లో అధికారం రావడం పోవడం సహజం. ప్రజలు మనకు కూడా రెండు సార్లు అవకాశం ఇచ్చారు. ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష పాత్రలో కూడా రాణిస్తాం. సిరిసిల్లలో ఓటుకు డబ్బులు, మందు పంచనని ఇచ్చిన మాటను



నిలబెట్టుకున్నాను అని కేటీఆర్ తెలిపారు.

# అంగన్వాడి కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.

-ఏఐటీయూసీ.




డోన్
పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని అంగన్వాడీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుగుణమ్మ, ఏఐటీయూసీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు ఎస్. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ..... ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడి వర్కర్స్ కు హెల్పర్స్ కు తెలంగాణ వాళ్ళ కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ వేతనాలు చెల్లిస్తానని చెప్పి ఐదు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు వారికి వేతనాలు పెంచకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం గ్రాడ్యుటీ కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. మినీ సెంటర్స్ ను మెయిన్ సెంటర్స్ గా మార్చి మెయిన్ టీచర్స్ తో సమానంగా వేతనాలు ఇచ్చి మినీ సెంటర్ టీచర్స్ ని కూడా ప్రమోషన్స్ కల్పించాలని వారు కోరారు. హెల్పర్స్ కు ప్రమోషన్ వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచి రాజకీయ జోక్యాన్ని అరికట్టాలని వారు కోరారు. ఫేస్ యాప్ ను రద్దుచేసి అన్ని యాప్ లను కలిపి ఒకే యాప్ గా మార్చాలని వారు డిమాండ్ చేశారు. అంగన్వాడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ నుండి 20వ తేదీ వరకు వివిధ దశల్లో
ఉద్యమాలను చేపడుతున్నామని ఈ ఉద్యమాల్లో అంగన్వాడీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని తమ హక్కులు సాధించేంతవరకు పోరాటాలు కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డోన్ నియోజకవర్గం కార్యదర్శి అబ్బాస్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్తేరు, చాందిని ,అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు మంగమ్మ, నిర్మల ,విజయ రత్నమ్మ, జయలక్ష్మి శ్రీదేవి సరళ పుష్ప మల్లిక పుష్పలత, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ జగనన్న ప్రభుత్వం 175 కి 175 సాధిస్తుంది

-మాజీ స్టేట్ ఎస్సీ కమిషన్ మెంబర్ కట్టెపోగు బసవరావు.

డోన్ : వై నాట్ 175 కి మద్దతుగా మాజీ స్టేట్ ఎస్సీ కమిషన్ మెంబెర్ కట్టేపోగు బసవరావు ఇడుపులపాయ నుండి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర చేస్తున్నారు. అందులో భాగంగా బుధవారం డోన్ మీదగా పాదయాత్ర చేస్తున్న వారికి డోన్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్, వార్డు కౌన్సిలర్ టీ.ఈ. దినేష్ గౌడ్ స్వాగతం పలికి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో మహేంద్రనాయుడు, కొమ్మురవి, సుబ్బు, నాసిర్, తదితరులు పాల్గొన్నారు.

# జీవన్గిలో ఘనంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి డిసెంబర్ 06 బషీరాబాద్ మండలము జీవన్గి గ్రామంలో నేడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గ్రామ యువకులు ఆయన విగ్రహాని కి పూలమాల వేసి నివాళు లర్పిం చారు. ఆయన బడు గు,బలహీన వర్గాల ఆశా జ్యోతి, భారత రాజ్యాంగ సృష్టి కర్త, న్యాయ కోవిదుడు,భాహు భాషా మేధావి ,రాజ్యాంగం ద్వారా దేశానికి దిశ చూపిన మహానుభావుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కే.మోహన్ .. ఇ.మధు , టీ.పరశు రాం, ఇ.పవన్, ఎం.నరేష్ లతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ అంటరానితనం, అసమానతలు, వివక్షాలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు, కోట్ల మంది జీవితాల్లో వెలుగు నింపిన మహానుభావుడు అంబేద్కర్ అని నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు.భారత రాజ్యాంగ ప్రధాత అంబేద్కర్ అని అన్నారు. యువకులు ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు పాలు పంచుకొని ముందుకు సాగాలని కోరారు.

# మాదిగలు నమ్మకానికి మారుపేరు

-డప్పు కొట్టిన నంద్యాల ఎమ్మెల్యే రవి కిషోర్ రెడ్డి



నంద్యాల మాదిగలు నమ్మకాని నీళ్ళుకి మారుపేరని వారి సమస్యలు పరిష్కరించడంలో ముందు ఉంటానని నంద్యాల ఎమ్మెల్యే రవి కిషోర్ రెడ్డి అన్నారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని పద్మ నంది కళ్యాణ మండపంలో ఆది అరుంధతి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్ మారడరింగ్ కమిటీ సభ్యులు ప్రహల్లాద అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న శిల్ప రవి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ తప్పెట లేకపోతే ఏ శుభకర్యం జరగదు అన్నారు. అనేక శుభకర్యాలు మాదిగలు చేపట్టిన తప్పటి ద్వారా ప్రారంభమవుతాయని అభినందించారు. తప్పంటే తనకు చాలా ఇష్టమని తప్పక పట్టుకుని తన కోరికను శిల్ప రవి కిషోర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి దళితుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాడని ప్రతి ఒక్కరు వాటిని సద్విని చేసుకోవాలన్నారు. కళాకారులకు రు మూడు వేల రూపాయలు పించరిస్తున్నారని ఆ పంచను వర్తించేందుకు తను కృషి చేస్తానన్నారు. అర్హులైన లబ్ధిదారులు దరఖా చేసుకోవాలన్నారు. జగనన్న కాలనీలో మాదిగల కోసం ప్రత్యేకంగా ఇల్లు పిచ్చడానికి కృషి చేస్తున్న హామీ ఇచ్చారు. ఆ డప్పు కళాకారుల కోసం ప్రత్యేకంగా 10 సెంట్లు స్థలాన్ని కేటాయించడం ఆ ఆనందంగా ఉందన్నారు. దాన్ని నిర్మించకు నిర్మించేంతవరకు నంద్యాల పట్టణంలో నడిబొడ్డున ఓ కార్యాలన్నీ నా సొంత ఖర్చులతో భరిస్తానన్నారు. ఆంధ్రప్రదేశ్ సర్వీస్ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ నౌ మాన్ మాట్లాడుతూ 30 ఏళ్ల కింద చేసిన మేలును ఇప్పటిదాకా మాదిగలు మరువ లేదంటే ఆ జాతికి నేను రుణపడి ఉంటాను అన్నారు. నేను చేసిన చిన్న ఉపకారమేమంటే అప్పటి ఎమ్మెల్యే రామ్నాథ్ రెడ్డి ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి నా సహకారంతో జాంబవ పీఠానికి 30 సెంట్ల స్థలాన్ని నందమూరి నగర్ లో ఇవ్వడం జరిగింది. 1992లో పివి నగర్ ఏర్పాటు లో ప్రహల్లాద కీలకంగా వ్యవహరించాలని అభినందించారు. అప్పట్లోనే 600 ఇల్లు మంజూరు చేసిన ఘనత తనదేనన్నారు. ఏదేమైనా మాదిగలకు మాకు అభినాభావ సంబంధం ఉందన్నారు. ప్రముఖ హైకోర్టు న్యాయవాది చంద్రుడు మాట్లాడుతూ మాదిగలు ఆర్థిక సామాజిక రాజకీయంగా ఎదగాలంటే విద్యావంతులు కావాలన్నారు. కేవలం తప్పటి వృత్తికే తమ పిల్లల్ని పరిగెత్తి చేద్దని ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,బాబు జగ్జీవన్ రామ్ హాస్య సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచ గుర్తింపు పొందిన భారతి నాట్య కళామండలి వ్యవస్థాపక చైర్మన్ గద్దల సరస్వతమ్మ మాట్లాడుతూ తన శిష్యులు పేరు ప్రఖ్యాతలు పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శశికళ రెడ్డి, మాదిగల పెద్దదిక్కు స్వాతంత్ర సమర కుటుంబం సభ్యులు నాగేశ్వరరావు, ఆదిరెడ్డి సంఘ అధ్యక్షులు బాలసుబ్బన్న ప్రధాన కార్యదర్శి తప్పట గోపాల్, చర్మకారుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లాల కన్వీనర్ మురళీకృష్ణ, ప్రముఖ జర్నలిస్ట్ శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ,ఈ హాస్పటల్ అన్ని విభాగాల హెచ్ ఓడీలతో సమీక్ష

-డా.వి.వెంకటరంగా రెడ్డిఆసుపత్రి సూపరింటెండెంట్



కర్నూలు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధనవంత్రి హాల్ లో వివిధ విభాగాల హెచ్ ఓడీలతో ఆరోగ్యశ్రీ మరియు ఈ హాస్పటల్ లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్డా. వి.వెంకటరంగా రెడ్డి ఆసుపత్రిలోని పలు విభాగాలలో ఆరోగ్యశ్రీ ప్రతి వారం ఇచ్చే టార్గెట్లను పూర్తిచేసిన సందర్భంగా వారికి అనంతరం ఆరోగ్యశ్రీ సేవలను మరింత పటిష్టంగా అమలు చేసిన పలు విభాగాల హెచ్.ఓ డీలను అభినందించారు.ఆసుపత్రిలోని గైనిక్ డిపార్ట్మెంట్ విభాగాల ఈ హాస్పిటల్ మరింత ఇంప్రూవ్మెంట్ చేయాలని ఆదేశించారు.ఆసుపత్రిలోని ఈ హాస్పిటల్ ఇంప్లిమెంటేషన్ 60శాతం నుంచి 75శాతం చేసినందుకు వారిని అభినందించారు అనంతరం రాష్ట్రంలోనే నెంబర్ వన్ ఈ హాస్పిటల్ ఇంప్లిమెంటేషన్ చేయనున్నట్లు తెలియజేశారు.ఆసుపత్రిలో సిటీ స్కాన్, ఎం ఆర్ ఐ స్కాన్ కు సంబందంచిన రిక్వెషన్ ఫామ్ లో పేషెంట్ కు సంబంధించిన స్కానింగ్ లకు ప్రాపర్ గా మెయింటైన్ చేయాలని,పేషెంట్ కు అవసరాల బట్టి స్కానింగ్ అడ్వైస్ చేయాలని ఆదేశించారు.క్యాజువాలిటీ విభాగంలోని సిఎంఓలను సంబంధించిన సంబంధిత సిటీ స్కాన్,ఎక్సరే రిక్వెషన్ ఫామ్ మైంటైన్ చేయాలని సిఎంఓలను ఆదేశించారు.ఆసుపత్రిలోని హౌస్ సర్జన్స్ మరియు పీజీ/ఎస్ఆర్లను అటెండెన్స్ రిజిస్టర్ లపై ప్రాపర్ గా మైంటైన్ చేయాలని సంబంధించిన హెచ్వోడిస్ లను ఆదేశించారు.అన్ని విభాగాలలో పేస్ట్ కంట్రోల్ మరియు శానిటేషన్/ సెక్యూరిటీ సంబంధించిన వాటిల్లో ప్రతిరోజ ఆసుపత్రి పలు విభాగాలను పరిశు భ్రంగా ఉండే విధంగా సంబంధించిన హెచ్ ఓడీలను సూపర్వైజింగ్ చేయాలని తెలియజేశారు

. కార్డియాలజీ, కార్డియో థొరాసిక్ విభాగంలో గత నెల 28న ప్రారంభమై క్యాథల్యాబ్ సేవలు ఇప్పటివరకు 28 ఆంజియోగ్రామ్ మరియు మూడు బైపాస్ సర్జరీలు చేసినం దుకు హెచ్ఓడీలకు అభినందించినట్లు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.సుధాకర్,ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్,డా.ప్రభాకర్ రెడ్డి, వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్, డా.హరిచరణ్,ఆసుపత్రి సిఎస్ ఆర్ ఎంఓ డా.వెంకటేశ్వరరావు,డిప్యూటీ ఆర్ ఎంఓ డా.హేమ నలిని,హెచ్ ఓడీలు డా.శ్రీనివాసులు ,డా.సీతారామ య్య,డా. శ్రీలక్ష్మి బాయ్,డా.రాధరాణి,ఆర్ ఎంఓ డా.వెంకటరమణ,హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాల నగాంజన్, తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ విజయం సాధించిన ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలిపిన బాలింగ్ గౌతమ్ గౌడ్



అభ్యుదయం. డిసెంబర్ 6.
శేరిలింగంపల్లినియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ విజయాన్ని సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి ని వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలవతో సత్కరిస్తూ అభినందనలు తెలియచేసిన హఫీజ్ పేట్ డివిజన్ బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ నా మీద విశ్వాసం ఉంచి మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో నన్ను గెలిపించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు.శేరిలింగంపల్లి ప్రజానీకానికి ఎల్లవేళల ఋణపడి ఉంటనాని, నన్ను వెన్నంటి నడిపించిన కేసీఆర్ కి , కేటీఆర్ కి, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, కార్పోరేటర్లకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు,ఉద్యమకారులకు, కార్యకర్తలకు, అభిమానులకు,కాలనీ అసోసియేషన్ సభ్యులు అందరికీ పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నానన్నారు.

## భార్యపై దాడికి పాల్పడిన భర్త,అత్త, మామలపై కేసు నమోదు

-శంకరయ్య,నాల్గవ పట్టణ సిఐ



కర్నూలు కర్నూలు నగరం,నాల్గవ పట్టణ పరిధిలో మహిళపై దాడికి పాల్పడిన భర్త,అత్త, మామలపై కేసు నమోదు చేసినట్లు నాల్గవ పట్టణ సిఐ శంకరయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సిఐ తెలిపిన వివరాలు...వీకర్ సెక్షన్ కాలనీలో ఉంటున్న వడ్డే కమ్యూనిటీకి చెందిన హరికృష్ణ,మేఘన అనే ఎస్సీ మాదిగ కమ్యూనిటీకి చెందిన మహిళకు గత మూడు నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు.అయితే నేడు బాధితురాలిని ఆమె భర్త ఇంట్లో భర్త,భర్త తండ్రి,భర్త తల్లి,గాయపరిచారని బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ లో హత్యాయత్నం ఎస్సీ,ఎస్టి అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ తెలిపారు.

## పార్టీని బలోపేతం చేద్దాం

-బివి సుబ్బారెడ్డి



కర్నూలు: బిజెపి పార్టీని బలోపేతం చేసింది ప్రతి ఒక్కరికి కృషి చేయాలని కన్వీనర్ బివి సుబ్బారెడ్డి అన్నారు.

బిజెపి బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గం లోని మండల అధ్యక్షులతో సమావేశమైన బిజెపి బనగానపల్లె అసెంబ్లీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి గారుస్థానిక బీవీ సుబ్బారెడ్డి పంక్షన్ హాల్ నందు సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా బీవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నీ గ్రామ స్థాయి నుండీ బలోపేతం చేయాలని అలాగే పోలింగ్ బూత్ కమిటీలు త్వరగా పూర్తి చేయాలని మండల అధ్యక్షులు మండల ప్రధాన కార్యదర్శి లకు మార్గ నిర్దేశం చేశారుఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివ కృష్ణ యాదవ్ కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షడు శివరామిరడ్డి బనగానపల్లి మండల అధ్యక్షులు యాదగిరి అవుకు మండల అధ్యక్షులు కంభం వేంకటేశ్వర్లు కొలిమిగుండ్ల మండల అధ్యక్షులు రామసుబ్బాయ్య కోవెలకుంట్ల మండల అధ్యక్షులు రవితేజా రెడ్డి సంజామాల మండల అధ్యక్షులు చిన్నయ్య యాదవ్ బిజెపి సీనియర్ నాయకులు మైనార్టీ నాయకులు సయ్యిద్ జహిద్.ప్రధాన కార్యదర్శి లు రవి కుమార్ యాదవ్ రాముడు నాయక్ వేంకట శివా రెడ్డి హుసేనయ్య నాగార్జున తదితరులు పాల్గొన్నారు
అలాగె నుతానంగా అవుకు మండల పరిధిలోని సనుగొండ్ల గ్రామ రైతు మాళ్లు వేంకట రెడ్డి గారు బిజెపి లో చేరారు వారికి బీవీ సుబ్బారెడ్డి గారు కండువా కప్పి పార్టలోకి ఆహ్వానించారు

## లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు


-ఆర్డీఓ రామలక్ష్మి

పత్తికొండ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్ష ప్రక్రియకు దుర్వినియోగానికి పాలపడితే కఠిన చర్యలు తప్పవని ఆర్డిఓ రామలక్ష్మి హెచ్చరించారు.మంగళవారం గర్భస్థ పిండ నిర్ధారణ పరీక్ష నివారణ చట్టంపై ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి పత్తికొండ డివిజన్ అధికారి రామలక్ష్మి,నోడల్ ఆఫీసర్ అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి మరియు అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్,డివిజనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ అరుణ్,డాక్టర్ కల్పన,జిల్లా ఎక్స్టెన్షన్ మాస్ మీడియా అధికారి ప్రమీల,మైత్రి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు రామ్మోహన్,హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా పాల్గొనడం జరిగింది.సమావేశంలో గర్భస్థ పిండ పరీక్ష ప్రక్రియ నియంత్రణ మరియు నివారణ చట్టంపై అవగాహన కల్పించాలని తీర్మానించారు.
ఈ చట్టం ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పరీక్ష నిర్వహించే వారికి మరియు లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకునే వారికి మరియు పరీక్షకు ప్రోత్సహించిన వారికి కూడా కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు. లింగ నిర్ధారణ చట్టం ప్రకారం లింగ నిర్ధారణని నిర్వహించిన వైద్యులు కూడా శిక్షార్హులని తెలిపారు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టంపై క్షేత్రస్థాయిలో ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు ,అంగన్వాడీ కార్యకర్తలు,ఇతరత్రా సంఘాలు అన్ని కలిసి క్షేత్రస్థాయిలో అవగాహన కలిగించాలని బాలికా నిష్పత్తిని పెంచాలని కోరారు.

# సంపాదకీయం

## ప్రజాస్వామ్య పునరుద్దరణెళి తొలి విజయం !

తెలంగాణలో ఇప్పుడు ప్రజాస్వామ్య పునరుద్దరణ జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు. అందుకు తగ్గట్లుగానే మన కాబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రజాస్వామ్య పునరుద్దరణకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ప్రజలకు ప్రభుత్వాన్ని చేరువ చేయడం ద్వారా..చిన్నచిన్న సమస్యలను పరిష్కరించడం ద్వారా ఈ ప్రభుత్వం ముందు తన సచ్ఛీలతను చాటుకోవాలి. ఈనెల 7న సిఎంగా ప్రమాణం చేయబోతున్న రేవంత్ రెడ్డి, మంత్రులుగా ప్రమాణం చేయబోతున్న వారు ముందుగా గ్రామస్థాయిలో ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే పరిష్కారం చూపగలగాలి. ప్రజలు తాము కోరుకున్న పని చిన్నదే అయినా అది కాకపోతే దానిని పెద్దగా చూస్తారు. దానిని పదిమందికి చెప్పి పెద్దది చేస్తారు. గత పదేళ్లలో అవినీతి బాగా పెరిగింది. గ్రామపంచాయితీ మొదలు అన్ని కార్యాలయాల్లో అవినీతి బాగా వేళ్లూనుకుంది. కాంగ్రెస్ మంత్రులు ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలి. వ్యవస్థను బాగు పర్చాలి. గతంలో కెసిఆర్ అనే నియంత..ఆయన కింద ఉన్న ఛోటా నియంతలైన మంత్రులు, ఎమ్మెల్యేలు అడ్డగోలు సంపాదనలతో ప్రజలను పట్టించుకోలేదు. పోలీసులను గుప్పిట్లో పెట్టుకుని కేసులతో బెదరించారు. తమకు వ్యతిరేకులు అనుకున్న వారిని కేసులతో కోర్టుల చుట్టు తిప్పారు. అందులో మన కాబోయే సిఎం రేవంత్ తదితరులు కూడా బాధితులే. ఇప్పుడా సమస్యలు రాకుండా క్షేత్రస్తాయిలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలి. గ్రామపంచాయితీ స్థాయిలో చేయి తడపనిదే పని చేయడం లేదు. ఇది అవినీతికి పరాకాష్టగా నిలిచింది. ఈ విషయాలను గతంలో పత్రికల్లో ప్రచారం చేసినా నాటి నియంతలు పట్టించు కోలేదు. ప్రజల్లో గూడుకట్టుకున్న అసంతృప్తి వల్లనే కాంగ్రెస్ విజయం సాధించింది. నియంతలకు స్థానం లేదని ప్రజలునిరూపించారు. ఈ అవకాశాన్ని




కాంగ్రెస్ ప్రభుత్వం వినియోగించుకోవాలి. ప్రజలకు మెరుగైన పాలన అందించేలా చేయాలి. గతంలో కన్నా ఇప్పుడు ప్రజలు ప్రతి విషయాన్ని భూతద్దంలో పెట్టి చూస్తారు. ఎందుకంటే ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చింది. వాటిని మెల్లగా అమలు చేసుకుంటూ పోవాలి. రాజకీయాల్లో పోరాటాలు సహజం. ప్రత్యర్థి పార్టీలను మట్టుపెట్టడం అన్నది ప్రజా స్వామ్యంలో కొత్తేమీ కాదు. కాంగ్రెస్‌ను మట్టి కరిపించిన మోడీ కూడా భారత్ ముక్త కాంగ్రెస్ నినాదంతో ముందుకు సాగుతున్నారు. అయినా కాంగ్రెస్‌ను పూర్తిగా తుడిచిపెట్టలేక పోయారు. తెలంగాణలో బిఆర్‌ఎస్‌తో అంటకాగి నానాగడ్డి కరిచినందుకు ఆ పార్టీని దెబ్బకొట్టారు. రాజకీయ పార్టీలను చావుదెబ్బ కొట్టడమే లక్ష్యంగా రాజకీయ వ్యూహాలు సాగుతుంటాయి. వాటికి ప్రజల ఆమోదం దక్కితే విజయం సాధిస్తారు. తెలంగాణలో రేవంత్ వ్యూహాలకు ప్రజలు కూడా మద్దతుగా నిలిచారు. కెసిఆర్ అనే అహంభావి ని తరిమికొట్టారు. రేవంత్ ఈ విషయం గుర్తించి తెలివిగా మసలుకుంటే కెసిఆర్ మళ్లీ ఎదగడానికి అవకాశం ఉండదు. అందుకు పాలనాపరమైన శ్రద్ద తీసుకోవాలి. అవినీతిని దూరంగా పెట్టాలి. టిడిపి నుంచి కాంగ్రెస్ లో చేరిన నాటినుంచే రేవంత్ రెడ్డి కెసిఆర్ కుటుంబ పాలనను అంతమొందిస్తామని ప్రతినబూనారు. అందుకు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని వేదికగా చేసుకుని పోరాటం చేశారు. కెసిఆర్ సాగిస్తున్న వ్యక్తి పాలనను, కుటుంబ పాలనను అంగీకరించడానికి ఇది రాచరిక వ్యవస్థ కాదని ప్రజలు ఇచ్చిన తీర్పుతో రేవంత్ నిరూపించగలిగారు. అలాగని ఎవరైనా ఏకవ్యక్తి పాలన సాగిస్తే అంగీకరించే రోజులు పోయాయి. మధ్య ప్రాచ్య దేశాల్లో కూడా ఏకవ్యక్తి పాలన సాగుతున్న దేశాల్లో దాడులు జరిగాయి. నియంతృత్వ పాలనపై తిరుగబాట్లు జరిగాయి. సద్దాంహుస్సేన్, కల్నల్ గడాఫీ లాంటి వారే మట్టి కరిచారు. ఇంకా చెప్పాలంటే పాక్ సైనిక నియంత పర్వేజ్ ముషారఫ్ కూడా ప్రజల తిరుగుబాటులో తోకముడిచారు. మనదేశంలో ఇందిర నియంతృత్వంపైనా ప్రజలు తిరుగుబాటు చేశారు. బెంగాల్లో వామపక్ష కూటమిని కూకటి వేల్లతో మమతా బెనర్జీ కూల్చి వేశారు. అక్కడ నియంత లేకున్నా నియంతృత్వ పాలన సాగడం కారణంగానే ప్రజలు తిరస్కరించారు. ప్రజలు ఎప్పటికప్పుడు చైతన్యం అవుతూ వస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆదరించిన ఎన్టీఆర్‌ను కూడా ప్రజలు తమ ఓటుతో తిరస్కరించారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. కేంద్రంలో కాంగ్రెస్ పదేళ్ల పాలనపై ప్రజలు తిరుగుబాటు చేసి మోడీకి పట్టం కట్టారు. అయితే మోడీ కూడా సీనియర్లను పక్కన పెట్టి పార్టీలో ఏకవ్యక్తి పాలన సాగిస్తున్నారు. ఉమ్మడి నిర్ణయాలు తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలతో ముందుకు సాగుతున్నారు. దేశంలో ప్రజలు ఎప్పటికప్పుడు పాలకుల నిర్ణయాలపై సమీక్షించుకుంటారు. పాలకుల తప్పిదాలను లెక్కలు వేస్తుంటారు. మోడీ ఏకపక్ష నిర్ణయాలను ప్రజలు గమనించడం లేదని అనుకోవడానికి లేదు. కాంగ్రెస్ చేసిన పాపాల కారణంగానే ప్రజలు దానిని దూరంగా ఉంచారు. అలాగని మళ్లీ ఆదరించరని లేదు. అందుకు తెలంగాణెళి ఉదాహరణ. ఇక్కడ కేవలం కెసిఆర్ అహంకారంపై మాత్రమే ప్రజలు తిరుగుబాటు చేశారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత కెసిఆర్ నాయకత్వంలో టిఆర్‌ఎస్‌కు పట్టం కట్టారు. తెలంగాణ ఏర్పడ్డ సమయంలో, అంతకు ముందూ ప్రజల్లో అనేకానేక ఆకాంక్షలు ఉన్నాయి. అవన్నీ సిఎంగా కెసిఆర్ నెరవేర్చడం పక్న పెడితే..ప్రజలకు దూరంగా, కుటంబానికి దగ్గరగా పాలన సాగించారు. నయా నియంతగా అవతరించారు. తెలంగాణ పోరాట యోధులు, అమరవీరుల ఆకాంక్షలు నెరవేర్చలేక పోయారు. అలాగే తెలంగాణ వచ్చాక ఏ వర్గానికి న్యాయం జరగలేదని.. నిష్టుర సత్యం. అందువల్ల అధికారం చేపట్టబోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం తమ గత విధానాలను సమీక్షించుకుని ప్రజారంజక పాలనను సాగించాలి. ప్రజల మనసెరిగిన నేత అయితే వాటిని జాగ్రత్తగా గమనించి సరిదిద్దుకుని ముందుకు సాగుతారు.

# తెలంగాణలో టిడిపి ఇక అంతర్ధానమే

## నేతలు జారుకోవడంతో పార్టీ ఖాళీ - పార్టీ బలోపేతంపై ఆశలు వదులుకున్న బాబు

హైదరాబాద్,డిసెంబర్6 తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ప్రభ ఇప్పుడు పూర్తిగా మసకబారినట్లే. అందులో ఉన్న నాయకులు ఎవరు కూడా పెద్దగా ప్రభావితం చేసే స్థాయిలో లేరు. ఎన్నికలకు ముందు పార్టీలో ఉన్న నేతలంతా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో చేరారు. అలాగే కొందరు సైలెంట్ అయ్యారు. పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ బిఆర్ఎస్‌లో చేరారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కేసులుతో జైలుకు వెళ్లడం కూడా ఓ కారణంగా చూడాలి. ఇప్పుడు ఇక్కడ పార్టీని ముందుకు తసీఉకుని వెళ్లే ఆలోచనలో కూడా బాబు ఉన్నట్లు లేదు. ఇకపోతే కొన ఊపిరితో ఉన్న ఆ పార్టీని దెబ్బ కొట్టాలనుకుంటున్న సిఎం కెసిఆర్‌కు పనిలేకుండా రేవంత్ కాగల కార్యం గంధర్వులు చేసె అన్న చందంగా చేసి పెట్టారు. తెలంగాణలో టిడిపి ఎంతో కొంత బలపడాలన్నది ఇక కాని పని. ఎందుకంటే టిడిపిలో ఉన్న వారంతా కొందరు బిఆర్ఎస్‌లో చేరగా మిగిలిన వారంతా కాంగ్రెస్‌లో చేరారు. ఓటర్లు కూడా కాంగ్రెస్ వైపు మళ్లారని ఇటీవలి ఎన్నికల ఫలితాల్లో తేలింది. తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి అంతో ఎంతో కొంత ఓటు బ్యాంకు ఉంది. అయితే అది ఎవరికి వెళుతుందన్న దనిపై చర్చలు సాగాయి. గతంలో అది బిఆర్ఎస్‌కు బదిలీ అయ్యింది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు,ఎంపిలు బిఆర్ఎస్‌లో చేరడం వల్ల చాలామంది అటువైపుగా వెళ్లారు. కెసిఆర్ పిలుపుతో అనేకులు పార్టీ మారారు. పరిస్థితి మారడంతో చాలామంది కొందరు రేవంత్ రెడ్డితో కాంగ్రెస్‌లోకి వెళ్లారు. వీరంతా ఓటుబ్యాంకుగా మారారని ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. ఎన్టీఆర్‌పై అభిమానంతో కాకున్నా..ఓట్ల కోసం కెసిఆర్ ఆయన పథకాలను కొన్నింటిని పదేపదే స్మరించినా లాభం లేకుండా పోయింది. చివరకు టిడిపి తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను పార్టీలో చేర్చుకున్నారు. రాజకీయాలలో అలాంటి సెంటిమెంట్లకు తావు ఉండదు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని నిలబెట్టడానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా పెద్దగా ప్రయత్నాలు చేయడం లేదు. ఎందుకంటే తెలంగాణలో పార్టీ గురించి ఆలోచిస్తూ కూర్చుంటే ఏపీలో తన రాజకీయ భవిష్యత్తుతో పాటు, తన కుమారుడి రాజకీయ భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడుతుంది. అంతేకాకుండా చంద్రబాబును ఆంధ్రా ప్రాంత నాయకుడిగా మాత్రమే తెలంగాణ ప్రజలు చూస్తున్నందున ఆయన స్వయంగా వచ్చి కూర్చున్నా పార్టీని బతికించడం కష్టం. ఈ పరిస్థితులలో తెలుగుదేశం పార్టీలో ఉన్న నాయకులు మాత్రమే పార్టీని



గట్టెక్కించుకోవడం కోసం ప్రయత్నించడం లేదా, రేవంత్‌లా దారి చూసుకోవడం తప్పదని గుర్తించారు.రేవంత్ కూడా వ్యవూహాత్మ కంగా వారందనినీ కాంగ్రెస్‌లో చేర్చుకున్న తుమ్మల, మండవ లాంటి వారిని చివరి నిముషంలో పార్టీకి రప్పించారు. తెలంగాణకు చెందిన తెలుగుదేశం నాయకులు అధికారానికి దూరమై 14 ఏళ్లు అవుతోంది. కమ్యూనిస్టుల తరహాలో అధికారంపై ఆశ లేకుండా, పార్టీని అంటిపెట్టుకుని ఉండే పరిస్థితి సంప్రదాయ రాజకీయపార్టీల నాయకులకు ఉండదు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ మనుగడ సాగించినా, సాగించకపోయినా చంద్రబాబుకు కూడా వచ్చే నష్టం లేదు.

## ఇంటి గోడ కూలి దంపతుల మృతి

### పొంగులేటి ఆదేశాలతో పరామర్శించి లక్ష పరిహారం అందచేత

ఖమ్మం,డిసెంబర్6 ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో దారుణం జరిగింది. రెండు రోజులుగా కురిసిన వర్షాలతో చెరువు మాదారంలో నూకతొట్టి పుల్లారావు, లక్ష్మీల ఇల్లు దెబ్బతిని మంగళవారం రాత్రి మట్టిగోడ కూలి మీద పడడంతో ఇంట్లో నిద్రిస్తున్న ఆ దంపతులిద్దరూ దుర్మరణం చెందారు. విషయం తెలుసుకున్న పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం వారి మృతదేహాలను సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మిచౌంగ్ తుపానుతో పడుతున్న వానలకు మట్టిల్లు దెబ్బతిని ఇలా జరిగిందని, నిరుపేదలు చనిపోయారని స్థానికులు వివరించారు. స్పందించిన దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ దుర్ఘటన బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబానికి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అండగా ఉంటారని అభయమిచ్చారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని అభయమిచ్చారు. దయాకర్ రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, సర్పంచ్ సుజాత ఎంపీటీసీ పుష్పలత, స్థానికులు కృష్ణారెడ్డి, రవి, చంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాము, మరికంటి రమేష్ తదితరులు ఉన్నారు.

## గాంధీభవన్ ద్వారా పలువురికి ఆహ్వానాలు

హైదరాబాద్,డిసెంబర్6 తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి ఆహ్వానపత్రాలను గాంధీభవన్ సిద్ధం చేసింది. అన్ని రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులు, ఏఐసీసీ ముఖ్య నేతలకు గాంధీభవన్ ఆహ్వానాలు పంపింది. రాష్ట్రంలోని అన్ని పార్టీల అధ్యక్షులకు, కొత్తగా ఎన్నికైన 119 మంది ఎమ్మెల్యేలకు సైతం ఇన్విటేషన్లు ఇవ్వనున్నారు. మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలకు సైతం ఆహ్వానాలు పంపనున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని జిల్లాల డీసీసీ అధ్యక్షులకు సైతం ఆహ్వానాలు అందించింది.

## కెసిఆర్ సింహంలా మళ్లీ వస్తారు

### - కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు

జనగామ,డిసెంబర్6 తాజా ఫలితాలతో కుంగిపోవాల్సిన పనిలేదని, కెసిఆర్ సింహంలా విజృంభిస్తారని మాజీమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మనం తలచుకుంటే ఈ సర్కార్ ఎంత అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గందరగోళంలో ఉన్నారని, బీఆర్ఎస్ సర్కార్ రావడం పెద్ద ఇబ్బంది కాదని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం నాడు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ సింహంలా బయటకు వస్తారు.

సమయం చెప్పలేము. బీఆర్ఎస్ పార్టీకి 39 సీట్లు వచ్చాయి, మా మిత్రులు ఎంఐఎం పార్టీకి 8 సీట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకంగా ఉన్న బీజేపీ పార్టీ సీట్లను, కొందరు అసంతృప్తులను కూడా కలిపితే 56 సీట్లవుతాయి. సింహం రెండడుగులు వెనక్కి వేస్తోందంటే... వేటకు సిద్ధమైనట్టే. కేసీఆర్ అనే సింహం త్వరలోనే బయటకు వస్తుంది. ఎవరూ అధైర్యపడొద్దు‘ అని కడియం శ్రీహరి ఈ వ్యాఖ్యలు చేశారు.

# మిచౌంగ్ తుపాను పట్ల అప్రమత్తంగా ఉండండి

### - ఉమ్మడి జిల్లా ప్రజలకు పొంగులేటి శీనన్న సూచన

### -ఖమ్మం, భద్రాద్రి కలెక్టర్లకు, సీపీకి ఫోన్

### -తాజా పరిస్థితిపై పొంగులేటి ఆరా

ఖమ్మం,డిసెంబర్6 మిచౌంగ్ తుపాను ప్రభావంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండడంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్, పాలేరు అసెంబ్లీ ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. మంగళవారం ఆయన హైదరాబాద్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా, ఖమ్మం కలెక్టర్ వీపీ. గౌతమ్, సీపీ విష్ణు ఎస్.వారియర్ కు ఫోన్ చేసి ఇక్కడి పరిస్థితిని అడిగి



తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలు, వాగులు, చెరువుల వెంబడి వరద తాకిడితో ఎలాంటి నష్టం జరగకుండా అక్కడి అధికారులను అప్రమత్తం చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లా అధికారులు, సిబ్బంది నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ.. వరద సహాయక చర్యలను చేపట్టాలని అన్నారు. అవసరమైతే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సంఖ్య పెంచుకుని.. మెరుగైన సేవలు అందేలా చూడాలని తెలిపారు. ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా ప్రతిఒక్కరినీ అప్రమత్తం చేయాలని కోరారు.

# సారీ..సర్ క్షమించండి

న్యూఢిల్లీ,డిసెంబర్6 ఉత్తరాది రాష్ట్రాలను 'గోమూత్ర' రాష్ట్రాలంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన డీఎంకే ఎంపీ డీఎన్‌వీ సెంథిల్ కుమార్ పార్లమెంటుకు బుధవారం నాడు క్షమాపణ చెప్పారు. తన వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేశారు. రికార్డుల నుంచి తన వ్యాఖ్యలను తొలగించాల్సిందిగా సభాపతిని కోరారు. జమ్మూకశ్మీర్‌కు చెందిన రెండు బిల్లులపై లోక్‌సభలో మంగళవారంనాడు జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, బీజేపీ గెలిచిన రాష్ట్రాలు హిందీ బెల్ట్‌లో ఉన్నవేనని, వీటిని సహజంగా గోమూత్ర రాష్ట్రాలుగా పిలుస్తామని అన్నారు.

బీజేపీ దక్షిణాదికి రాలేదని, అక్కడ ఎలాగూ అడుగు మోపలేరు కాబట్టి ఆయా రాష్ట్రాలను కేంద్ర పాలిత రాష్ట్రాలు చేస్తారనడంలో ఎలాంటి ఆశ్చర్యం లేదన్నారు. లోక్‌సభలో ఆయన చేసిన వ్యాఖ్యలపై అటు బీజేపీ సభ్యులు మండిపడగా, డీఎంకే భాగస్వామ్య పార్టీ అయిన కాంగ్రెస్ సైతం క్షమాపణ చెప్పాలని ఆయనకు సూచించింది. ఈ నేపథ్యంలో సెంథిల్ కుమార్ లోక్‌సభలో క్షమాపణలు తెలిపారు. నిన్న సభలో చేసిన వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకంగా చేసినవి కావు. అయితే తన వ్యాఖ్యలు కొందరు వ్యక్తులు, వర్గాల ప్రజల మనోభావాలను గాయపరిచి ఉంటే వాటిని ఉపసంహరించుకునేందుకు సిద్ధంగా ఉన్నాను. నేను చేసిన వ్యాఖ్యలు రికార్డుల నుంచి తొలగించాలని కోరుతున్నారు. నా వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేస్తున్నాను‘ సెంథిల్ కుమార్ లోక్‌సభకు తెలిపారు. లోక్‌సభలో అనుచిత వ్యాఖ్యలు చేసిన సెంథిల్ కుమార్‌ను డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మందలించినట్టు ఆ పార్టీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది.

బహిరంగ వ్యాఖ్యలు చేసేటప్పుడు హుందాగా వ్యవహారించాల్సిన అవసరాన్ని పార్టీ పదేపదే చెబుతుంటుందని తెలిపింది. 'ఇండియా' బ్లాక్ కూటమిలో ఉన్న పలువురు నేతలు కూడా డీఎంకే ఎంపీ వ్యాఖ్యలను ఖండించాయి.


ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఇష్టానికి అనుగుణంగా ఓటు వేస్తారని, వారిని తక్కువ చేసి మాట్లాడటం సరికాదని పీడీపీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ వ్యాఖ్యానించారు

. సెంథిల్ కుమార్ తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పి, వాటిని ఉపసంహరించుకోవాలి కాంగ్రెస్ లోక్‌సభ సభ్యుడు కార్తీ చిదంబరంలో మరో ట్వీట్‌లో పేర్కొన్నారు.

# పివోకే ఎప్పటికీ మనదే

## నెహ్రూ తప్పిదాల వల్లనే కోల్పోయాం - లోక్‌సభలో అమిత్ షా కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,డిసెంబర్6 గత పాలకులు చేసిన తప్పిదం కారణంగా పాక్ అక్మిత కాశ్మీర్ భారత్‌లో బగం కాలేక పోయిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా బుధవారం పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ పీఓకే పై సంచలన ప్రకటన చేశారు. అది భారతదేశానికి చెందిందేనని ఆయన లోక్‌సభలో తేల్చి చెప్పారు. భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కారణంగా జమ్మకశ్మీర్ రెండు తప్పుల్ని చవిచూసిందని పేర్కొన్నారు. ఒకవేళ నెహ్రూ సరైన చర్యలు తీసుకొని ఉండుంటే.. పీఓకే ఇప్పుడు భారత్‌లో భాగమై ఉండేదని, ఇదొక చారిత్రాత్మక తప్పిదని సభలో ఉద్ఘాటించారు. రెండు పొరపాట్ల కారణంగా జమ్ముకశ్మీర్ తీవ్రంగా నష్టపోయింది. మొదటిది.. పాక్‌తో యుద్ధంలో మన సైన్యం గెలుస్తున్న ప్పుడు 'కాల్పుల విరమణ' విధించడం. ఒకవేళ మరో మూడు రోజుల పాటు ఆ యుద్ధాన్ని కొనసాగించి, ఆ తర్వాత సీజ్ ఫైర్‌కి పిలుపునిచ్చి ఉంటే.. పీఓకే మన దేశంలో భాగమై ఉండేది. ఇక రెండోది.. మన అంతర్గత సమస్యను ఐక్యరాజ్యసమితి దృష్టికి తీసుకెళ్లడం అని అమిత్ షా అన్నారు. జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద సంఘటనలు చోటు చేసుకోకుండా చేయాలని భారత ప్రభుత్వం యోచిస్తోందని, 2026 నాటికల్లా ఆ విషయంలో విజయం సాధిస్తామని చెప్పారు. ఇదే సమయంలో.. జమ్ముకశ్మీర్ రిజర్వేషన్ (సవరణ), జమ్ముకశ్మీర్ పునర్వ్యవ స్థీకరణ (సవరణ) బిల్లులను లోక్‌సభలో ఆమోదం కోసం పంపబడ్డాయని అమిత్ షా స్పష్టం చేశారు. జమ్ము కశ్మీర్ రిజర్వేషన్ (సవరణ) బిల్లు-2 023, జమ్ము కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ బిల్లు-2023పై పార్లమెంట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రసంగించారు. అన్యాయం జరిగిన వారికి న్యాయం చేకూర్చడానికి మాత్రమే ఈ బిల్లులను తీసుకువచ్చినట్లు స్పష్టం చేశారు. అణగారిని వారిని పైకి తీసుకురావడమే రాజ్యాంగ మూల సూత్రమని పేర్కొన్నారు.దేశంలో 1980 దశకంలో ఉగ్రవాదం తీవ్రంగా పెరిగిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. దేశంలో ఓ భాగాన్ని ఆక్రమించుకుని అక్కడి ప్రజలను నిరాశ్రయుల్ని చేశారని మండిపడ్డారు. కశ్మీరీ పండిట్‌లు తమ సొంత దేశంలో శరణార్థులుగా బతికాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.



అందుబాటులో ఉన్న లెక్కల ప్రకారం 46,631 కుటుంబాలు, 1,57,968 మంది తమ సొంత స్థలాలను వదిలి వచ్చారని తెలిపారు. ప్రస్తుత బిల్లులతో వారందరికి హక్కులు కల్పించబడతాయని చెప్పారు. కశ్మీర్‌పై పాకిస్థాన్ 1947లో దాడి చేసింది. ఆ సమయంలో దాదాపు 31,789 కుటుంబాలు నిర్వాసితులయ్యాయి. 1965, 1971 యుద్ధాల సమయంలో 10,065 కుటుంబాలు వలసబాట పట్టాయి. 1947, 1969, 1971 యుద్ధాల్లో మొత్తం 41,844 కుటుంబాలు శరణార్థులుగా తరలివచ్చాయి. ఈ బిల్లు ఆ ప్రజలకు హక్కులు కల్పించడానికి వచ్చిందే‘

# ఎంపి పదవికి రేవంత్ రాజీనామా

### స్పీకర్ ఓంబిర్లాకు రాజీనామా లేఖ అందచేత
### బిజెపికి చెందిన మరో పదిమంది ఎంపిల రాజీనామా
### వీరంతా ఆయా రాష్ట్రాల ఎమ్మెల్యేలుగా ఎన్నిక

న్యూఢిల్లీ,డిసెంబర్6 తెలంగాణ సీఎంగా ఎంపికైన సీఎల్పీ నేత, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి స్పీకర్ ఓంబిర్లా ను కలిసి ఎంపీ పదవికి రాజీనామా చేశారు. స్పీకర్‌ని కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. నేడు సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో ఎంపీ పదవికి రేవంత్‌రెడ్డి రాజీనామా చేశారు. మంగళవారం కాంగ్రెస్ హై కమాండ్ సీఎం అభ్యర్థిగా రేవంత్‌రెడ్డిని ప్రకటిం దంతో హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఏఐసీసీ అగ్రనేతలతో తన క్యాబినేట్ కూర్పుపై చర్చించినట్లు సమాచారం. అనంతరం కాంగ్రెస్ ముఖ్య నేతలను కలిసి తన ప్రమాణ స్వీకారానికి రావాలని ఆహ్వానించారు. సాయంత్రం ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కి సీఎం రేవంత్‌రెడ్డి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే బీజేపీలో కీలక పరిమాణం చోటుచేసుకుంది. ఇటీవల జరిగిన మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన 12 మంది బీజేపీ ఎంపీలలో గెలుపొందిన 10 మంది ఎంపీలు తమ పార్లమెంటు సభ్యత్వానికి బుధవారంనాడు రాజీనామా చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశం అనంతరం వీరు తమ రాజీనామాలు సమర్పించారు. పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా చేసిన ఎంపీలలో మధ్యప్రదేశ్ నుంచి గెలిచిన నరేంద్ర సింగ్ తోమర్, ప్రహ్లాద్ సింగ్ పటేల్,

రాకేష్ సింగ్, ఉదయ్ ప్రతాప్, రీతీ పాథక్, ఛత్తీస్‌గఢ్ నుంచి అరుణ్ సవో, గోమతి సాయి, రాజస్థాన్ నుంచి రాజ్యవర్ధన్ రాథోడ్, కిరోడి లాల్ మీనా ఉన్నారు. తోమర్, పటేల్ కేంద్ర మంత్రివర్గానికి కూడా రాజీనామా చేశారు.

కిరోడి లాల్ మీనా రాజ్యసభకు రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి రేణుకా సింగ్, మహంత్ బాలక్‌నాథ్ కూడా లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో ముఖ్యమంత్రుల ఎంపిక ప్రక్రియలో భాగంగా ఈ రాజీనామాల పర్వం చోటుచేసుకుంది.




## ప్రపంచ కుబేరుల్లో అంబానీకి చేరువలో అదానీ

ప్రముఖ వ్యాపార వేత్త గౌతమ్ అదానీ ప్రపంచ కుబేరుల్లో తమ స్థానాన్ని ఒక్కసారిగా మెరుగుపరుచుకున్నారు. డిసెంబర్ 6న బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ ఇండెక్స్ ప్రకటించిన జాబితాలో 15వ స్థానానికి చేరుకున్నారు.అంతేకాకుండా ఆసియా తరఫున కుబేరుడిగా కొనసాగుతున్న రిలయన్స్ సంస్థల అధినేత ముఖేష్ అంబానీకి 82.5 బిలియన్ డాలర్ల సంపదతో గౌతమ్ అదానీ చేరువలోకి వచ్చారు. కొన్నిరోజులుగా అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు భారీ స్థాయిలో పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటడంతో అదానీ గ్రూప్ షేర్లు పెరిగినట్లు తెలుస్తోంది. అదానీకి చెందిన మొత్తం 10 కంపెనీలు స్టాక్‌లో లిస్ట్ కాగా.. గత మూడు రోజుల్లో ఆయా కంపెనీల స్టాక్స్ 50 శాతానికి పైగా పురోగతి సాధించినట్లు సమాచారం అందుతోంది.




## హైదరాబాద్‌లో ఫెడ్ఎక్స్? రూ.800 కోట్ల పెట్టుబడి




ప్రముఖ ఎక్స్?ప్రెస్ ట్రాన్స్ పోర్టేషన్ కంపెనీ ఫెడెక్స్ హైదరాబాద్?లో తన మొదటి బ్రాంచ్?ను మంగళవారం( డిసెంబర్ 5) ప్రారంభించింది. ప్రపంచ ప్రపంచంలోనే అతిపెద్ద ఎక్స్ ప్రెస్ ట్రాన్స్ పోర్టేషన్ కంపెనీలలో ఒకటైన ఫెడెక్స్ ఎక్స్ ప్రెస్ రూ.800 కోట్ల(100 మిలియన్ డాలర్లు ) పెట్టుబడితో హైదరాబాద్?లో ను స్థాపించింది.

టాలెంట్, ఇన్నోవేషన్?లలో పెట్టుబడులు పెడుతున్నాం. టాలెంట్ పూల్ ను ఉపయోగించుకొని డిజిటల్ రంగంలో వేగవంతంగా అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా , వినియోగదారుల సమస్యల పరిష్కారాలను అందించేందుకు ఈ కంపెనీ స్థాపించినట్లు ఫెడెక్స్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజ్ సుబ్రమణ్యం తెలిపారు.

ఇండియాలో డిటిజన్ ట్రాన్స్ ఫార్మేషన్, ఇన్నోవేషన్?లలో ప్రతిభను వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉన్నామని కంపెనీ మేనేజ్ మెంట్ ప్రకటించింది.

టెక్నాలజీ, డిజిటల్ ఇన్నోవేషన్లు కేంద్రంగా పనిచేస్తుంది. ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. కొత్త సామర్థ్యాల అభివృద్ధికి దోహదం చేస్తుంది.. ప్రపంచ వ్యాప్తంగా కార్యకలాపాలను నిర్వహించేందుకు సాయపడుతుందని తెలిపారు రాజ్ సుబ్రమణ్యం.

# చాట్‌జీపీటీతో పోటీపడేలా.. ఎక్స్‌ఏఐ'లోకి భారీ పెట్టుబడులు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎక్స్‌ఏఐని టెక్ మొఘల్ ఎలాన్ మస్క్ స్థాపించారు. తాజాగా ఆ సంస్థలో 1 బిలియన్ డాలర్ల పెట్టుబడుల్ని పెంచుతున్నట్లు సెక్యూరిటీ అండ్ ఎక్చేంజ్ కమిషన్ (ఎస్ఈసీ)లో ఫైలింగ్ నమోదు చేశారు.

ఇప్పటికే ఆ సంస్థ నవంబర్ 29న తన వాటాను నలుగురు ఇన్వెస్టర్లకు అమ్మింది. తద్వారా సుమారు 135 మిలియన్ డాలర్ల పెట్టుబడుల్ని స్వీకరించింది. మిగిలిన షేర్ల కొనుగోలుకు ఎక్స్‌ఏఐకి 'బైండింగ్ అండ్ ఇంప్లిమెంటబుల్ అగ్రిమెంట్' ఉందని పేర్కొంది.

జులైలో ప్రారంభం

జూలైలో ఎలాన్ మస్క్ ఎక్స్‌ఏఐని ప్రారంభించారు. విశ్వంలోని వాస్తవాల్ని యూజర్ల కళ్ల ముందు ఉంచేందుకే ఈ ఏఐ సంస్థను స్థాపించినట్లు మస్క్ సదరు అఫిషియల్ సైట్‌లో పేర్కొన్నారు. రెండు నెలల శిక్షణ అనంతరం 'ది హిచ్ హైకర్స్ గైడ్ టు ది గెలాక్సీ' స్ఫూర్తితో ఇటీవల ఎక్స్ ఏఐ గ్రోక్ అనే చాట్ బాట్‌ను ఆవిష్కరించారు. ఇప్పుడు ఆ కంపెనీకి ఇతర సంస్థల నుంచి పోటీ ఎదుర్కొంటుంది. వాటిని ధీటుగా ఎదుర్కొనేలా నిర్విరామంగా పనిచేస్తున్నారు. పనిలో పనిగా ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహిస్తున్నారు.



ఇతర ఏఐ సంస్థల నుంచి గట్టిపోటీ

ఎలాన్ మస్క్ చాట్‌జీపీటీ సృష్టికర్తల్లో ఒకరు. 2018కి ముందు ఆ సంస్థలో కొనసాగినా.. ఆ తర్వాత కొద్దికాలానికి బయటకు వచ్చారు. ఇప్పుడు మస్క్ స్థాపించిన ఎక్స్‌ఏఐకి ఇతర ఏఐ ఆధారిత సంస్థలు పోటీపడుతున్నాయి.



# అంతర్జాతీయా క్రికెట్‌లోకి రీఎంట్రీ..

దక్షిణాఫ్రికా స్టార్ క్రికెటర్, ఆ జట్టు మాజీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇవ్వడంపై సంకేతాలు ఇచ్చాడు. వచ్చే ఏడాది (2024) జరగనున్న టీ20 ప్రపంచకప్‌లో పునరాగమనాన్ని పరిశీలిస్తున్నట్లు ఫాఫ్ స్వయంగా వెల్లడించాడు.

ఈ విషయమై దక్షిణాఫ్రికా వైట్ బాల్ కోచ్ రాబ్ వాల్టర్‌తో చర్చలు జరుపుతున్నట్లు పేర్కొన్నాడు. తాను అంతర్జాతీయ క్రికెట్‌కు తిరిగి రాగలనని నమ్ముతున్నానని తెలిపాడు. తన పునరాగమనంపై గత రెండేళ్లుగా చర్చలు జరుగుతున్నాయని.. టీ20 ప్రపంచకప్ సమయానికి జట్టు సమతూకం విషయాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటానని అన్నాడు.ప్రస్తుతం అబుదాబి టీ10 లీగ్‌లో ఆడుతున్న ఫాఫ్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి రీంట్రీ ఇచ్చే అంశాన్ని తనే ప్రస్తావించడం ఆసక్తికరంగా మారింది. 39 ఏళ్ల ఫాఫ్ ఇటీవల ముగిసిన ఐపీఎల్ సీజన్‌లో భీకర ఫామ్‌లో ఉండిన విషయం తెలిసిందే. ఈ టోర్నీలో అతను శుభ్‌మన్ గిల్ తర్వాత లీడింగ్ రన్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ సీజన్‌లో అతను 14 ఇన్నింగ్స్‌ల్లో 730 పరుగులు చేశాడు. ఫాఫ్ తన చివరి అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌ను 2020 చివర్లో ఆడాడు. అప్పటినుంచి అతను లీగ్ క్రికెట్‌కు మాత్రమే పరిమితమయ్యాడు. ఫాఫ్‌ను టీ20 జట్టులో చేర్చుకోవాలని కొత్తగా ఎంపికైన పరిమత? ఓవర్ల కోచ్ రాబ్ వాల్టర్ క్రికెట్ సౌతాఫ్రికాపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తుంది. ఫాఫ్ ఫిట్‌నెస్ పరంగానూ, టెక్నికల్‌గానూ ఇంకా స్ట్రాంగ్‌గా ఉన్నాడని వాల్డర్ నమ్ముతున్నాడు. రీఎంట్రీ విషయమై వాల్టర్ మరో దిగ్గజ బ్యాటర్‌తో కూడా సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. రీఎంట్రీ ఇచ్చేందుకు డుప్లెసిస్‌కు ఆసక్తి ఉన్నా క్రికెట్ సౌతాఫ్రికా అతన్ని అనుమతిస్తుందో లేదో వేచి చూడాలి.ఇదిలా ఉంటే, మూడు టీ20లు, మూడు వన్డేలు, రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ల కోసం భారత క్రికెట్ జట్టు సౌతాఫ్రికాలో పర్యటించనున్న విషయం తెలిసిందే.

## నువ్వే నా ప్రపంచం.. నా సర్వస్వం:

బుమ్రాకు భార్య సంజనా గణేషన్ విషెస్

టీమిండియా పేస్ దళ నాయకుడు జస్‌ప్రీత్ బుమ్రా పుట్టినరోజు నేడు(డిసెంబరు 6). ఈ సందర్భంగా బుమ్రా సతీమణి, స్పోర్ట్స్ ప్రజెంటర్ సంజనా గణేషన్ భావోద్వేగ పూరిత నోట్ షేర్ చేసింది.

"నా ప్రపంచం నువ్వే" అంటూ భర్త పట్ల ప్రేమను చాటుకుంది.

"మనిద్దరం కలిసి ఉన్నపుడు ప్రతీ సంతోష క్షణాన్ని పూర్తిగా ఆస్వాదించగలం. అలాగే మనకి బాధ కలిగించే సంఘటనలు ఎదురైనపుడు మరీ అంత కుంగిపోము కూడా!ప్రతీ చిరునవ్వు, ప్రతీ కన్నీటి బిందువు, ప్రతీ ఆనందం.. ఇలా అన్ని భావోద్వేగాల్లోనూ నేను నీతోనే ఉంటాను. నీతో జీవితం పంచుకోవడం నాకెంతో సంతోషాన్నిస్తోంది. నా ప్రపంచానికి పుట్టినరోజు శుభాకాంక్షలు" అని సంజనా... బుమ్రాకు విషెస్ తెలియజేసింది.



ఈ సందర్భంగా భర్త జస్‌ప్రీత్, కుమారుడు అంగద్‌తో కలిసి ఉన్న ఫొటోలను సంజనా గణేషన్ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది.

కాగా 1993, డిసెంబరు 6న అహ్మదాబాద్‌లో జన్మించాడు జస్‌ప్రీత్ బుమ్రా.

ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ స్టార్ పేసర్‌గా పేరొందిన ఈ రైటార్మ్ ఫాస్ట్ బౌలర్.. 2016లో ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ సందర్భంగా అంతర్జాతీయ క్రికెట్లో అడుగుపెట్టాడు. అదే ఏడాది టీ20లలోనూ ఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత రెండేళ్లకు టెస్టుల్లోనూ బుమ్రా అరంగేట్రం చేశాడు.

## టీమిండియా స్పిన్ సంచలనం.

ఏడాది కాలంలోనే వరల్డ్ నంబర్ వన్‌గా!

రవి బిష్ణోయి.. టీమిండియా యువ స్పిన్ సంచలనం.. అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన ఏడాది కాలంలోనే పొట్టి ఫార్మాట్లో నంబర్ వన్ బౌలర్‌గా ఎదిగాడు.

అడపాదడపా వచ్చిన అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుంటూ ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం సంపాదించాడు.




రాజస్తాన్‌లోని జోధ్‌పూర్‌లో 2000వ సంవత్సరంలో సెప్టెంబరు 5న జన్మించాడు రవి. క్రికెటర్ కావాలన్న కలతో చిన్ననాటి నుంచే కఠోర శ్రమకోర్చిన అతడు.. లెగ్ బ్రేక్ స్పిన్నర్‌గా ఎదిగాడు. దేశవాళీ క్రికెట్‌లో తొలుత రాజస్తాన్‌కు ఆడిన రవి బిష్ణోయి.. ఇటీవలే గుజరాత్ జట్టుకు మారాడు.

ఇక ఎంతో మంది యువ క్రికెటర్ల మాదిరిగానే రవి బిష్ణోయి కూడా అండర్-19 క్రికెట్ వరల్డ్‌కప్ ద్వారా తొలుత వెలుగులోకి వచ్చాడు. సౌతాఫ్రికాలో 2020లో జరిగిన ఈ ఐసీసీ టోర్నీలో మొత్తంగా 17 వికెట్లతో సత్తా చాటి ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫ్రాంఛైజీల దృష్టిలో పడ్డాడు. ఈ క్రమంలో ఐపీఎల్-2020 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ ద్వారా అరంగేట్రం చేసిన అతడు.. తొలి మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై ఒక వికెట్ సాధించాడు.

# మళ్లీ భర్త డైరెక్షన్‌లో నటించనున్న నయనతార

లేడి సూపర్ స్టార్ నయనతార జోరు మామూలుగా లేదు. ఇటీవలే షారుక్ ఖాన్ 'జవాన్'తో నేషనల్ వైడ్ బ్లాక్ బస్టర్‌ని అందుకున్న ఈ భామ.. తాజాగా 'అన్నపూరణి' . సినిమాతో మరో బ్లాక్ బస్టర్ అందుకుంది. నయన్ కెరీర్‌లో 75వ సినిమాగా వచ్చిన ఈ సినిమాను నీలేష్ కృష్ణ దర్శకత్వం వహించాడు. ఇదిలా ఉంటే.. ఈ సూపర్ స్టార్ తాజాగా మరో కొత్త సినిమాతో వస్తుంది. అయితే ఈ సినిమాలో నయనతార ఓ యంగ్? హీరోకు అక్కగా నటించనున్నారట. తన భర్త విఘ్నేశ్? శివన్? డైరెక్షన్?లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో నయన్ సిస్టర్ రోల్ చేయబోతుంది. 'లవ్ టుడే' సినిమాతో సెన్సేషన్? క్రియేట్ చేసిన డైరెక్టర్ కమ్? హీరో ప్రదీప్ రంగనాథన్‌తో విఘ్నేశ్? శివన్ ప్రస్తుతం ఒక సినిమా చేయబోతున్నాడు. అయితే ఈ సినిమాలోనే ప్రదీప్‌కు అక్కగా నయనతార నటించనున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్? స్టార్? జాన్వీ కపూర్ నటించనున్నట్లు సమాచారం. అయితే ఈ విషయంపై మూవీ మేకర్స్? ఇంకా అధికారిక అనౌన్స్?మెంట్? చేయలేదు. మరోవైపు కమల్ హాసన్, మణిరత్నం కాంబోలో వస్తున్న తన డ్రీమ్ ప్రాజెక్ట్‌లో నటిస్తుంది నయనతార. అంతకుముందు విఘ్నేశ్? శివన్? డైరెక్షన్?లో వచ్చిన నానుమ్ రౌడి ధాన్, కత్తువాకుల రెండు కాదల్ చిత్రాలలో నయనతార హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలు బాక్సాఫీస్ వద్ద హిట్గా నిలిచాయి.



# నా సామి రంగ ఎత్తుకెళ్లి పోవాలనిపిస్తుందే.



కింగ్ నాగార్జున నటిస్తున్న 99వ సినిమా 'నా సామి రంగ'. నాగార్జున బర్త్ డే రోజున అనౌన్స్ అయిన ఈ మూవీ ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ జెట్ స్పీడ్ లో జరుగుతోంది.

సంక్రాంతి రిలీజ్ టార్గెట్ గా తెరకెక్కుతున్న ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే 80% కంప్లీట్ అయ్యింది. ఖోరియోగ్రాఫర్ టర్న్డ్ డైరెక్టర్ విజయ్ బిన్నీ మాస్టర్ నాగార్జునని కంప్లీట్ మాస్ లుక్ లో చూపించడానికి రెడీ అయ్యాడు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ ప్రొడ్యూస్ చేస్తున్న 'నా సామి రంగ' సినిమాకి ప్రసన్న కుమార్ బెజవాడ కథ-డైలాగ్స్ అందిస్తున్నాడు. లాంగ్ హెయిర్, బియర్డ్ లుక్ తో నాగార్జున కొత్తగా కనిపిస్తున్నాడు. నా సామి రంగ ప్రోమోకి 'జాతారో జాతర' అంటూ కీరవాణి ఇచ్చిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సూపర్బ్ గా వర్కౌట్ అయ్యింది.
ఇప్పుడు కీరవాణి నా సామి రంగ సినిమా నుంచి మొదటి సాంగ్ ని సిద్ధం చేసాడు. నాగార్జున,

కీరవాణిల కాంబినేషన్ లో సూపర్ ఆల్బమ్స్ ఉన్నాయి. ఇప్పుడు నా సామి రంగ సినిమా నుంచి 'ఎత్తుకెళ్ళి పోవాలనిపిస్తుందే' సాంగ్ బయటకు రానుంది. ఈ సాంగ్ అనౌన్స్మెంట్ కోసం రిలీజ్ చేసిన పోస్టర్ లో నాగార్జున ట్రాక్టర్ పైన కాలు పెట్టి మస్త్ ఉన్నాడు. పంచె కట్టులో నాగార్జున వింటేజ్ వైబ్స్ ని కలిగిస్తున్నాడు. మరి సాంగ్ లో నాగార్జున ఎవరిని చూసి ఎత్తుకెళ్లి పోవాలనిపిస్తుందే అంటున్నాడో తెలియాలి అంటే ఇంకొన్ని రోజులు వెయిట్ చెయ్యాల్సిందే.

# నా కెరీర్‌లో గేమ్ చేంజర్ అయ్యే చిత్రమిది: సుధీర్ బాబు

'హరోం హర' సినిమా కోసం యూనిట్ అంతా చాలా కష్టపడ్డాం. ఒక్కో రోజు సెట్స్‌లో వెయ్యిమంది ఉండేవారు. మంచి ఎమోషన్స్, హై కమర్షియల్ కంటెంట్ ఉన్న చిత్రమిది.

ఇందులో చాలా బలమైన పాత్ర చేశాను. ఈ సినిమా నా కెరీర్‌లో గేమ్ చేంజర్ అవుతుందనే నమ్మకం ఉంది" అన్నారు సుధీర్ బాబు. జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో సుధీర్ బాబు హీరోగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ పతాకంపై సుమంత్ జి. నాయుడు నిర్మించిన పాన్ ఇండియా చిత్రం 'హరోం హర'. మాళవికా శర్మ హీరోయిన్.

హైదరాబాద్‌లో యూనిట్ నిర్వహించిన ఈ చిత్రం టీజర్ సక్సెస్ సెలబ్రేషన్స్‌లో సుధీర్ బాబు మాట్లాడుతూ- "సుమంత్ జి. నాయుడు వంటి నిర్మాతలు చిత్ర పరిశ్రమకు రావాలి. మైత్రీ, సితార, వైజయంతి.. లాంటి బ్యానర్స్‌లానే కథని నమ్మి ఎంతైనా ఖర్చు పెట్టే నిర్మాణ సంస్థగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ పరిశ్రమలోకి వచ్చినట్లేనని నమ్ముతున్నాను.



# తల్లి శ్రీదేవి గౌనులో మెరిసిన ఖుషికపూర్

బాలీవుడ్‌తోపాటు సౌత్‌లో కూడా స్టార్ ఇమేజ్‌ను సొంతం చేసుకుంది అలనాటి తార దివంగత నటి శ్రీదేవి. అదే తరహాలో ఆమె పెద్ద కుమార్తె జాన్వీ కపూర్ కూడా ఇప్పటికే ఇండస్ట్రీలో మంచి పేరు తెచ్చుకుంది. తల్లి అడుగుజాడల్లో నడుస్తూ ఇండస్ట్రీలో దూసుకెళ్తోంది. ఇప్పుడు శ్రీదేవి చిన్న కుమార్తె ఖుషి కపూర్ కూడా హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఖుషి ' ది ఆర్చీస్' చిత్రం ద్వారా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ తనయ సుహానా ఖాన్ కూడా నటిస్తోంది. ముంబైలోని నీతా ముకేశ్ అంబానీ కల్చరల్ సెంటర్‌లో గత రాత్రి ఈ చిత్ర ప్రీమియర్ షో నిర్వహించారు.
ఈ షోకు జాన్వీ కపూర్‌తో పాటు బాలీవుడ్ తారలంతా హాజరయ్యారు. ఇక ఈ షోలో ఖుషి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తొలి చిత్రం కావడంతో సెంటిమెంట్‌గా తన తల్లి శ్రీదేవి డ్రెస్‌లో ఈవెంట్‌కు హాజరై అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. బంగారు వర్ణంలోని స్ట్రాప్‌లెస్ గౌను ధరించి తన తల్లికి ప్రత్యేకమైన రీతిలో నివాళు అర్పించింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోలు చూసిన నెటిజన్లు శ్రీదేవిని గుర్తు చేసుకుంటూ కామెంట్స్ చేస్తున్నారు. 2013లో ఐఐఎఫ్ఏ అవార్డ్స్ వేడుకలో శ్రీదేవి ఇదే గౌను ధరించారు. రెడ్ కార్పెట్‌పై శ్రీదేవి ఈ గౌనుతో నడిచి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇప్పుడిదే గౌనును ఖుషి ధరించి అందరినీ ఆకర్షించింది. అంతేకాదు, తల్లి ఆభరణాలను కూడా వేసుకుంది.
గల్లీ బాయ్, జిందగీ నా మిలేగీ దోబారా, లస్ట్ స్టోరీస్ చిత్రాల ఫేం బాలీవుడ్ స్టార్ దర్శకురాలు జోయా అక్తర్ ఈ సినిమాను డైరెక్ట్ చేస్తున్నారు. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ లో డిసెంబర్ 7 ఈ చిత్రం విడుదలకానుంది. ఈ సినిమాను 1964 ఇయర్‌లో జరిగిన కథగా తెరకెక్కించగా.. బాల్యం, టీనేజీలో జరిగిన సంఘటనల ఆధారంగా రూపొందింది.



# నేషనల్ క్రష్ ట్యాగ్.. ఏకంగా టాలీవుడ్ స్టార్‌తో ఛాన్స్




రణ్‌బీర్ కపూర్, రష్మిక జంటగా నటించిన చిత్రం యానిమల్. టాలీవుడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన ఈ చిత్రం బాక్సాఫీస్‌ను షేక్ చేస్తోంది. కేవలం ఐదు రోజుల్లోనే దాదాపు రూ.500 కోట్ల చేరువలో కలెక్షన్స్ సాధించింది. డిసెంబర్ 1న విడుదలైన ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అయితే ఈ సూపర్ హిట్ డైరెక్టర్ టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్‌తో ఓ సినిమాను తెరకెక్కించనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ చిత్రానికి స్పిరిట్ అనే టైటిల్‌ను కూడా ప్రకటించారు సందీప్. దీంతో ఈ చిత్రంలో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.మరోవైపు ఈ చిత్రంలో ప్రభాస్ సరసన ఎవరు కనిపించనున్నారనే విషయంపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. అయితే యానిమల్ చిత్రంతో ఫేమ్ తెచ్చుకున్న బాలీవుడ్ భామ రెబల్ స్టార్‌తో నటించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఎందుకంటే యానిమల్ చిత్రం ద్వారా రష్మిక కంటే ఎక్కువగా బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి డిమ్రికే పాపులారిటీ దక్కింది. రణ్‌బీర్ కపూర్‌తో ఫుల్ రొమాంటిక్ సన్నివేశాల్లో మెప్పించింది. అంతే రణ్‌బీర్‌తో కెమిస్ట్రీ అదుర్స్ అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేశారు. మరో నేషనల్ క్రష్ త్రిప్తి డిమ్రి అంటూ సోషల్ మీడియాలో వైరల్ చేశారు.యానిమల్ చిత్రంలో జోయా పాత్రలో కనిపించిన త్రిప్తి డిమ్రిపైనే ఒక్కసారిగా అందరి దృష్టి పడింది. ఆమె ఫర్ఫామెన్స్‌కు సినీ ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. దీంతో సందీప్ రెడ్డి భారీ బడ్జెట్ చిత్రంలో ఆఫర్ దక్కించుకుందని తెలుస్తోంది. మరీ ముఖ్యంగా టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ సరసన అంటే ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఒక్క సినిమాతో పాన్ ఇండియా స్టార్‌తో నటించే ఛాన్స్ కొట్టేసిందంటూ మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. అయితే స్పిరిట్‌లో ఆమె పాత్రపై ఇంకా ఎలాంటి క్లారిటీ రాలేదు. హీరోయిన్‌గా లేదా యానిమల్ చిత్రంలానే అనే విషయం తెలియాల్సి ఉంది. దీనిపై అఫీషియల్ ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.కాగా.. దాదాపు రూ400 కోట్ల భారీ బడ్జెట్‌తో స్పిరిట్ తెరకెక్కించనున్నారు. ఈ చిత్రంలో ప్రభాస్ ఓ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. ఈ నెలలోనే ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ప్రభాస్ నటించిన సలార్ రిలీజ్ కానుంది. డిసెంబర్ 22న థియేటర్లలో సందడి చేయనుంది.

# పెళ్లిపీఠలెక్కబోతున్న టాలీవుడ్ హీరోయిన్



రంగులరాట్నం, ఉనికి, తెల్లవారితే గురువారం చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న టాలీవుడ్? అందాల హీరోయిన్ చిత్ర శుక్ల పెళ్లిపీటలెక్కబోతుంది. మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ పోలీస్? అధికారితో చిత్ర శుక్ల ఏడడుగులు వేసేందుకు రెడీ అయింది. మరో రెండు రోజుల్లో వివాహం జరగనుండగా, ప్రస్తుతం ఈ ఇద్దరూ పెళ్లికి ముందు జరిగే కార్యక్రమాల్లో బిజీగా ఉన్నారు. ఇక ఈ కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలను చిత్ర శుక్ల సోషల్? మీడియాలో పోస్ట్ చేసింది. మధ్యప్రదేశ్‌కి చెందిన చిత్ర శుక్లా.. పులి, నేను శైలజ లాంటి సినిమాల్లో సైడ్ క్యారెక్టర్‌గా నటించి తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 2016 లో శ్రీవిష్ణు హీరోగా వచ్చిన 'మా అబ్బాయి సినిమాతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకుంది. అనంతరం తెలుగులో 'రంగుల రాట్నం', సిల్లీ ఫెలోస్, తెల్లవారితో గురువారం, పక్కా కమర్షియల్, ఉనికి, హంట్ తదితర చిత్రాల్లో నటించింది.

# డీప్‌ఫేక్ బారిన ప్రియాంకచోప్రా

డీప్‌ఫేక్ వీడియోస్ ఈ పదం ప్రస్తుతం దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారింది. అందుకు కారణం హీరోయిన్ల ఫేక్ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడమే. డీప్‌ఫేక్ వీడియోలను కట్టడి చేసేందుకు కేంద్రం ఓ వైపు కఠిన చర్యలు చేపడుతున్నప్పటికీ.. దేశంలోని టాప్ హీరోయిన్లు మాత్రం ఒకరి తర్వాత ఒకరు దీని బారిన పడుతూనే ఉన్నారు. ఇప్పటికే నేషనల్ క్రష్‌గా పేరుపొందిన దక్షిణాది తార రష్మిక మందన్నా, బాలీవుడ్ స్టార్ నటులు కత్రినా కైఫ్, కాజోల్, ఆలియా భట్‌కు సంబంధించిన మార్ఫింగ్ వీడియోలు నెట్టింట వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా గ్లోబల్ స్టార్‌గా పేరుపొందిన బాలీవుడ్ స్టార్ నటి ప్రియాంక చోప్రా సైతం డీప్‌ఫేక్ బారిన పడ్డారు. పీసీకి సంబంధించిన వీడియో ఒకటి ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. అయితే, ఈ సారి ఆకతాయిలు నటి ముఖం మార్చకుండా వాయిస్‌ను మార్చేయడం గమనార్హం. ప్రియాంక గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన వీడియోకు ఇప్పుడు వాయిస్ మార్చేసి వైరల్ చేశారు. ఆ వీడియోలో ఆమె ఓ నకిలీ బ్రాండ్‌ను ప్రమోట్ చేస్తున్నట్లు క్రియేట్ చేశారు. ఆ బ్రాండ్ కారణంగా 2023లో తన వార్షిక ఆదాయం భారీగా పెరిగిందని.. అందరూ దాన్ని ఉపయోగించాలని పీసీ చెప్తున్నట్లుగా వీడియోను రూపొందించారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది. ఇది చూసిన నెటిజన్లు మండిపడుతున్నారు. ఇలా కూడా క్రియేట్ చేస్తున్నారా అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా డీప్‌ఫేక్ వీడియోలు సంచలనంగా మారిన విషయం తెలిసిందే.



# ఒకప్పుడు స్టార్ హీరో..




సినీ తారలకు సినిమా ఒక్కటే ప్రపంచం కాదు. ఎంత స్టార్‌డమ్ వచ్చినా వారు కేవలం ఆ రంగానికే పరిమితం కారు. తమ టాలెంట్‌ను పలు రకాలుగా చూపిస్తారు. కేవలం సినిమాల్లోనే చేస్తూ ఖాళీగా ఉండరు.కాస్తా సమయంలో దొరికితే చాలు ఏదో ఒక బిజినెస్ చేస్తుంటారు. అలాంటి వారిలో ముందు వరుసలో కనిపిస్తారు నటుడు అరవింద స్వామి. జీవితంలో ఎన్నో ఒడుదొడుకులు ఎదురైనా ధైర్యంగా నిలిచిన అతి కొద్దిమందిలో ఒకరాయన. ఈ పేరు తెలుగువారికి కూడా సుపరిచితమే. ఎందుకంటే రామ్ చరణ్ నటించిన ధృవ చిత్రంలో ప్రతి నాయకుడిగా అభిమానుల మనసులు గెలుచుకున్నారు.